# మనం
## ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం



www.manamepaper.com | ఆదివారం | 14 | సెప్టెంబర్ | 2025 | పేజీలు : 16


## ఏనుగు నర్సింహరెడ్డికి తాటికొండాల భ్రమరాంబ సాహిత్య పురస్కారం



**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ప్రముఖ కవి, రచయిత, అడిషనల్ కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి తాటికొండాల భ్రమరాంబ సాహిత్య పురస్కారం అందచేశారు. శనివారం ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్ హాల్‌లో ప్రముఖ కవి ప్రసేన్ అధ్యక్షతన జరిగిన సభలో ప్రముఖ కవి, రచయిత, నాటకకర్త తాటికొండాల నర్సింహారావు, ప్రముఖ కవి, రచయిత వంశీకృష్ణ ఈ పురస్కారాన్ని అందచేశారు. ఇదే కార్యక్రమంలో భ్రమరాంబ జ్ఞాపకంగా రాసిన నెనరు–నెమరు పుస్తకాన్ని ప్రముఖ రచయిత్రి స్వర్ణ కిలారు ఆవిష్కరించారు. ఈ సభలో ప్రముఖ కవులు సీతారామ్, కె.ఆనందాచారి, జూలూరు గౌరీ శంకర్, రవిమారుత్, ఇబ్రహీంనిర్గుణ్, కవయిత్రులు తోట సుభాషిణి, మువ్వా జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.




# రాజీ మార్గమే రాజ మార్గం..

### అవకాశమున్న అన్ని కేసులలో రాజీ పడవచ్చు...
### జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్
### జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహణ

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం బ్యూరో):** రాజీ మార్గమే రాజా మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీ పడి సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ప్రిన్సిపల్ జడ్జి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, లోక్ అదాలత్ లో రాజీతో ఇరువర్గాలు గెలిచినట్లేనని, లోక్ అదాలత్ తీర్పు, సుప్రీంకోర్ట్ తుది తీర్పుతో సమానమని అన్నారు. లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకోని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. రాజీ మార్గంలో కక్షిదారులు లోక్ అదాలత్ లను సద్వినియోగం చేసుకొని తమ కేసులను శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. కేసులను రాజీతో ముగించేందుకు ఇలాంటి లోక్ అదాలత్ లు ఉపయోగ పడతాయన్నారు. ఎలాంటి ఫీజు లేకుండా న్యాయ సేవా సంస్థ సహకారంతో కేసులను పూర్తి చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కేసులు రాజీ చేసుకోవడం ద్వారా అప్పీలు చేసుకోవడం ఉండదని, కోర్టు చుట్టూ తిరిగితే సమయం, డబ్బు వృధా అవుతుందని, కేసుల పరిష్కారంతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని, లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కేసుల సత్వర పరిష్కారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నారు. కుటుంబ వివాదాల కేసులలో ముఖ్యమైనవి భార్యాభర్తల కేసుల వివాదాలలో ఇద్దరు కలిసి ఉంటే, వారి సంతానంతో పాటు ఇరువర్గాల కుటుంబాలు కూడా సుఖ సంతోషాలతో ఉండి, ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. జిల్లాలో 4746 కేసులను గుర్తించి, ఇప్పటికే 502 కేసులు పరిష్కరించగా, గత లోక్ అదాలత్ లో 19849 కేసులను పరిష్కరించినట్లు ప్రధాన నాయమూర్తి తెలిపారు. ప్రస్తుత లోక్ అదాలత్ లో 597 కేసుల పరిష్కారం అవనున్నట్లు అన్నారు. భాగస్వాములందరూ లక్ష్య సాధనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. క్రిమినల్ కాంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులు, రోడ్డు ప్రమాదం, డ్రంక్ అండ్ డ్రైవ్, 2లో..

## సత్వర న్యాయ పరిష్కారానికి రాజీయే మార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్
- జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కక్షిదారులు
- జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన

8 లో



## శ్రామిక పీడిత జన స్వరం సురవరం

- ఆయన మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని
-ఉద్యమ గొంతుక మూగబోయింది : సంస్మరణ సభలో వక్తలు
-సుధాకర్ రెడ్డికి ఘన నివాళి

2 లో




# మావోయిస్టు పార్టీకి గడ్డుకాలం

### కేంద్ర కమిటీలో మిగిలింది ఇక 12 మందే
### ఈ ఏడాది ఎన్ కౌంటర్లలో ఆరుగురు సిసి సభ్యులు మృతి
### కల్పన లొంగుబాటుతో కోలుకోలేని దెబ్బ
### మావోయిస్టులకు కలిసిరాని 2025

మిగతా 2లో..

# మావోయిస్టు పార్టీకి గడ్డుకాలం

చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) : మావోయిస్టు పార్టీ చరిత్రలో మునుపెన్నడూ లేని గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీలో అత్యున్నత నిర్ణయాత్మక పాత్ర వహించేది కేంద్ర కమిటీ. పార్టీ ఆవిర్భావ సమయంలో 42 మందితో కేంద్ర కమిటీ ఏర్పడింది. వామపక్ష పార్టీలలో కేంద్ర కమిటీ తీసుకున్న నిర్ణయమే ఫైనల్. ఒకసారి కమిటీలో నిర్ణయం జరిగితే దానిని అమలు చేసి తీరురారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటి బలహీన పడుతోంది. క్రమంగా కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య తగ్గిపోతోంది. వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లు, అనారోగ్య సమస్యలతో పలువురు నాయకులు మృతి చెందటం వంటి కారణాలతో ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య భారీ స్థాయిలో తగ్గిపోయింది. రెండు దశాబ్దాల క్రితం 42 మంది ఉన్న కేంద్ర కమిటీ ప్రస్తుతం 12 మందికే పరిమితమయింది. ఈ నెల 27వ తేదీ నుండి పార్టీ 21 వ వార్షికోత్సవాలను సిద్ధమవుతున్న మావోయిస్టులకు ఈ ఏడాది కలిసి రాలేదనే చెప్పాలి. 2026 మార్చి 31 నాటికి మావోయిస్టులను నిర్మూలించాలనే లక్ష్యంతో ముందుకు వెలుతున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా భద్రతా బలగాలు మావోయిస్టు పార్టీపై తీవ్ర నిర్బంధం అమలు చేస్తోంది. వేలాది మంది బలగాలను దండకారణ్యంలో మొహరించి విస్తృతంగా గాలింపు చేపడుతున్నాయి. ముమ్మర గాలింపుతో మావోయిస్టులు కకలావికలం అవుతున్నారు. వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లు, అరెస్టులతో వారిపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటి వరకు జరిగిన ఎదురుకాల్పుల్లలో ఆరుగురు కేంద్ర కమిటీ సభ్యులు, 20 మంది రాష్ట్ర కమిటీ సభ్యులతో పాటు మొత్తం 396 మంది మావోయిస్టులు మృతి చెందగా ఇందులో ఒక్క ఛత్తీస్గడ్ రాష్ట్రంలోనే 265 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఏడాది పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, కేంద్ర కమిటీ సభ్యులు చలపతి, లక్ష్మీ నర్సింహాచలం, ప్రయాగ్ మాంజీ, గాజర్ల రవి, మొడెం సుధాకర్ లు మృతి చెందారు. వీరి మృతితో భారీ షాక్ లో ఉన్న మావోయిస్టు పార్టీకి తాజాగా కేంద్ర కమిటీ సభ్యురాలు పోతుల కల్పన అలియాస్ సుజాత అలియాస్ పద్మక్క 43 ఏళ్ల అజ్ఞాత జీవితాన్ని వీడి తెలంగాణ డిజిపి జితేందర్ ముందు లొంగిపోవడం భారీ ఎదురుదెబ్బగా చెప్పవచ్చు. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీలో ఉన్న ఏకైక మహిళా కమిటి సభ్యురాలు కల్పనే కావడం గమనార్హం. కల్పన లొంగుబాటుతో ఆ పార్టీ కేంద్ర కమిటీలో మహిళలకు ప్రాతినిధ్యం లేకుండా పోయింది. ఇలా వివిధ కారణాలతో 42 మంది కేంద్ర కమిటీ సభ్యుల సంఖ్య 12 కు పరిమితమయింది. ఇక ప్రస్తుతానికి కేంద్ర కమిటీలో మిగిలింది ఇటీవల జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన తిప్పర్తి తిరుపతి అలియాస్ దేవ్ జీ, మల్లోజుల వేణుగోపాలరావు అలియాస్ సోను, కడారి సత్యనారాయణరెడ్డి అలియాస్ కోస, మల్లా రాజారెడ్డి అలియాస్ సంగ్రామ్, ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి, పాక హనుమంతు అలియాస్ ఊకే గణేష్, కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజుదౌర, పసుమూరి నరహరి అలియాస్ విశ్వనాథ్, మిసిర్ బెస్రా అలియాస్ సునీల్, సహదేవ్ అలియాస్ అనూస్, మాజీ దేవ్ అలియాస్ రాంజి, మడివి హిడ్మాలు ఉన్నారు. ప్రస్తుతం కేంద్రం, ఛత్తీస్గఢ్ రాష్ట్ర ప్రభుత్వాలు దండకారణ్యంలో తీవ్ర నిర్బంధం అమలు చేస్తున్న వేళ ఉన్న కొద్దిమంది ముఖ్య నాయకులు జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు. గతంలో కేంద్ర కమిటీ సభ్యులకు ఒక కంపెనీ (60 మంది) కాపలాగా ఉండేది. ప్రస్తుతం నెలకొన్న నిర్బంధ పరిస్థితుల కారణంగా ఒక ప్లాటూన్ (30) మాత్రమే సెక్యూరిటీగా ఉండటంతో మావోయిస్టులు పలువురు కీలక నేతలను కోల్పోతున్నారు.

# శ్రామిక పీడిత జన స్వరం సురవరం

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం బ్యూరో):**

60 సంవత్సరాల ప్రజా జీవితంలో సురవరం శ్రామిక, పీడిత జన గొంతుకగా పనిచేశారని ఆయన మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రజ ల కోసం తుదిశ్వాస వరకు పోరాడిన ఒక నికార్సయిన కమ్యూనిస్టుగా సుధాకర్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోయారని ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, మాజీ ఎంపి సురవరం సుధాకర్ రెడ్డి సంస్మరణ సభ శనివారం స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో జరిగింది. సభకు ముందు సురవరం చిత్ర పటానికి వివిధ రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, అభ్యుదయ వాదులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రజా ఉద్యమ గొంతుకగా సుధాకర్ రెడ్డి పనిచేశారని ఆయన మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి, పేద ప్రజలకు తీరని లోటన్నారు. ప్రజల కోసమే జీవించిన ఆయన ఎందరికో ఆదర్శమని ఆయన జీవితం ఓ చరిత్ర అయితే ఆయన మరణం ఒక చారిత్రిక ఘట్టమని ఆయన తెలిపారు. జననం, మరణం సహజమే అయినా జీవించి ఉన్న కాలంలో ఎవరి పక్షాన పని చేశాం ఎవరి కోసం పనిచేశామన్నది ప్రధానమని ప్రజల కోసం సామాజిక చైతన్యం కోసం పని చేసి మరణించిన వారు ప్రజల హృదయాలలో జీవించి ఉంటారన్నారు. మతానికి, సైన్సు, ప్రాంతీయ బేధం లేనట్లే కమ్యూనిజానికి ప్రాంతీయత లేదన్నారు. కమ్యూనిజం ఒక చారిత్రిక అవసరమైందని విడిపోయి బలహీనపడిన మళ్లీ ఐక్యతతో బలపడతామని కూనంనేని పిలుపునిచ్చారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లోనూ లక్ష లాది మంది కమ్యూనిస్టు అభిమానులు ఉన్నారని –అలాగే సమాజంలో అట్టడుగు వర్గాల్లో సైతం కమ్యూనిస్టుల పట్ల ఆదరణ తగ్గలేదని ఆయన తెలిపారు. వీరందరిని ఏకతాటిపైకి తెచ్చి కార్యోన్ముఖులను చేయడమే సుధాకర్‌రెడ్డి లాంటి అమరులకు మనమిచ్చే నివాళి అన్నారు. చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, 'సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి లాంటి వారు నిబద్ధతకు, నిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని వారు చూపిన బాట ఆదర్శనీయ మన్నారు. వంద సంవత్సరాల కమ్యూనిస్టు ఉద్యమ ఘట్టాన్ని నేటి తరానికి వివరిస్తూ భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమ నిర్మాణాల కోసం డిసెంబర్ 26న ఖమ్మంలో శత వసంత ముగింపు సభ నిర్వహిస్తున్నట్లు కూనంనేని తెలిపారు. లక్షలాది మందితో ఖమ్మం నగరం ఎరుపెక్కనుందని మరో చారిత్రిక ఘట్టానికి ఖమ్మం వేదిక కానుందని కూనంనేని తెలిపారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లాంటి మతశక్తులు చరిత్రహీనులు తమ ఫాసిస్టు విధానాలతో ప్రజలను వంచిస్తున్నారని ఆరోపించారు. గాంధీని, గాడ్సేను కొలుస్తారని ఆర్ఎస్ఎస్సు నిషేధించిన వల్లభాయి పటేల్ను అలాగే గోవాల్కర్ను కొలుస్తారని ఆయన తెలిపారు. కమ్యూనిస్టు సిద్ధాంతం అజేయమైంది కాబట్టే బిజెపి కమ్యూనిస్టులను తమ శత్రువులుగా చూస్తుందని ఆయన తెలిపారు.

**కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు: సుదర్శన్**

సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ తెలిపారు. విద్యార్థి దశ నుంచి తనదైన శైలిలో పోరాటాలను నడిపిన సురవరం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి 40 దేశాల్లో పర్యటించి కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి కృషి చేశారన్నారు. విద్యుత్ పోరాటంలో సురవరం, బివి రాఘవులు లాంటి వారు ముందుండి ఒక చారిత్రిక ఉద్యమాన్ని నడిపించారని సుదర్శన్ తెలిపారు. సుధాకర్‌రెడ్డి లాంటి వ్యక్తులు చట్ట సభలలో ఉండి పలు చట్టాలను తీసుకు రావడానికి కారణమయ్యారని ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టాల వెనక కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిది మరువరానిదన్నారు. సభలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సిపిఐ బాధ్యులు, ప్రముఖ వైద్యులు రవీంద్రనాథ్, సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, సిపిఐ(ఎంఎల్) –న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, టియుడబ్ల్యూజె (ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ, టియుడబ్ల్యూజె (టిజెఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ తదితరులు ప్రసంగించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా స్వర్ణ అధ్యయన వేదిక బాధ్యులు స్వర్ణ భాస్కర్, సిసిఐ బాధ్యులు రవిమారుత్, బిఎస్ఎల్ నాయకులు పోట్ల మాధవరావు, ప్రముఖ వైద్యులు వై. ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వడ్డె నారాయణరావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రా బాబు, ఎస్కె జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, బిజి క్లెమెంట్, మహ్మద్ సలాం, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత

## –పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం జిల్లాలో ప్రతిభా వంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేయూత నందిస్తున్న పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలను వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి పి కోటేశ్వరరావు, కూసుమంచి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వీరభద్రరావు



ప్రశంసించారు.శనివారం కృషిభవన్ లో జరిగిన కార్యక్రమంలో కేరళ సెంట్రల్ యూనివర్సిటీ లో చదువుతున్న వైరా కు చెందిన నిరుపేద విద్యార్థి బసవోజు మనోజ్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా సమకూర్చిన ఇరవై వేల రూపాయల చెక్కు ను కూసుమంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి. వీరభద్రరావు అందజేశారు.ఖమ్మం వైఎస్ ఆర్ కాలనీకి చెందిన నిరుపేద విద్యార్థి తాటికొండ సోమశేఖర్ కు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా సమకూర్చిన ఇరవై వేల రూపాయల చెక్కు ను వ్యవసాయశాఖ విశ్రాంత ఏడి పుట్టగుంట కోటేశ్వరరావు అందజేశారు.విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటిస్తూ విద్యలో మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ట్రస్ట్ ఛైర్మన్ పరిశపుల్లయ్య, సభ్యులు మహంకాళి స్వరాజ్యలక్ష్మి, పరిశ లక్ష్మీరాజ్యం విద్యార్థులను కోరారు.కార్యక్రమంలో ఎస్జిపిఏటి కోశాధికారి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగు వెంకటేశ్వరరావు, సీనియర్ పెన్షనర్లుసత్యనారాయణరావు, సుబ్బారావు, నారాయణరావు, పుల్లయ్య, నాగేశ్వరావు, మురళీకృష్ణ, మధుబాబు, ఉమాసుందరి తదితరులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి మహాప్రభో...

## వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేసుకొని శవాన్ని చేతిలో పెట్టారు

## సమగ్ర విచారణ జరపాలని పోలీసులకు ఫిర్యాదు చేశాం

## మీడియా సమావేశంలో బాధితులు జర్పుల రమేష్

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేసుకుని తమ చేతిలో కొడుకు శవాన్ని చేతిలో పెట్టారని, మా ప్రమేయం లేకుండా అంబులెన్స్‌లో తరలించి ఆ పై మాపై నిందలేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ జరిపించి తమకు న్యాయం చేయాలని బాధితులు మహబూబా బాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం, వెంకట్ తండా గ్రామానికి




చెందిన జర్పుల రమేష్ కుటుంబీకులు కోరారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో రమేష్ మాట్లాడుతూ తన కొడుకు అరవింద్‌కు జ్వరం వస్తుండడంతో ఖమ్మం సాయిరామ్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్‌లో చేర్పించామన్నారు. ఆరు రోజుల ట్రీట్మెంట్ అనంతరం వెంటిలేటర్ పై బాబు ఉన్నారని చెప్పేసి మాకు తెలియకుండానే వారి హాస్పిటల్ అంబులెన్స్‌లో నన్ను బెదిరించి అదే హాస్పిటల్ లోకి పంపించారని, ఎక్కడకని అడిగినా ఏమీ చెప్పకుండా తమ గ్రామానికి వెళ్లే రోడ్డుకి తీసుకెళ్లారని, మార్గం మధ్యలో వారికి సంబంధించిన ఇద్దరు డాక్టర్లు వచ్చి బాబుకి ఉన్న వెంటిలేటర్‌ను తీసి మీ బాబు ఎప్పుడో చనిపోయారు, అక్కడే చెప్తే మీరు గొడవ చేస్తారని మమ్మల్ని పంపించారని చెప్పడంతో కన్నీరుమున్నీరయ్యామని తెలిపారు. పేషెంట్ కండిషన్ ఏమైనా ఉంటే అదే నాకు వివరించి ప్రత్యామ్నాయం చూయించాలి కానీ నా ప్రమేయం లేకుండానే వారి అంబులెన్స్ లోనే తీసుకెళ్లడంతోనే మాకు అనుమానాలు కలిగాయని అన్నారు. ఈ విషయమై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. తమకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరవింద్ తల్లి ఆదిలక్ష్మి, చందులాల్ కోటేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్.రవి, కిషన్ నాయక్, సిరి, రవి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజమార్గం

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి కేసులు, ఇతర రాజీపడ్డ దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ మార్గంలో కేసుల పరిష్కారంతో కక్షిదారుల మధ్య సుహృద్భావ వాతావరణం తో పాటు, గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. లోక్ అదాలత్ లో ఒకరు గెలవడం, ఒకరు ఓడడం ఉండదని, ఇద్దరు విజేతలేనని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. కార్యక్రమంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వెంకటేశ్వర రావు మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయ సేవాధికార సంస్థ సేవలు జిల్లా వ్యాప్తంగా ప్రజల్లో తీసుకెళ్లడానికి బార్ అసోసియేషన్ పూర్తి సహకారం అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా లోక్ అదాలత్ లో మోటార్ వాహన కేసుకు సంబంధించి ఇన్సూరెన్స్ కంపెనీ నుండి ప్రమాద మరణానికి 19.50 లక్షల సెటిల్ మెంట్ కు సంబంధించి, పెద్దబోయిన మాధవి, పెద్దబోయిన లక్ష్మణ్ ల ఫ్యామిలీ కేసుకు సంబంధించి పరిష్కారం చేసి, అవార్డు తోపాటు పూలమొక్కలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బహూకరించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు దేవినేని రాంప్రసాదరావు, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర రావు, ఎం. కల్పన, టి. మురళీమోహన్, కాసరగడ్డ దీప, బెక్కం రజని, ఏపూరి బిందు ప్రియ, వినుకొండ మాధవి, బి. నాగలక్ష్మి, అఖిల, న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, మీడియేటర్స్, న్యాయవాదులు, కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం..



# ఖమ్మం

ఖమ్మం కార్పొరేషన్- ఖమ్మం అర్బన్ - రఘునాథపాలెం

## చిర్రావూరి జీవితం ఆదర్శనీయం

### సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రావూరి లక్ష్మినర్సయ్య జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శనీయం అని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం మున్సిపల్ మాజీ చైర్మన్ చిర్రావూరి లక్ష్మినర్సయ్య వర్ధంతి సందర్భంగా రైల్వే స్టేషన్ వద్దనున్న ఆయన స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగాన నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో చిర్రావూరి లక్ష్మినర్సయ్య పాత్ర మరువలేనిదన్నారు. ధనిక కుటుంబంలో పుట్టి బడుగు, బలహీన వర్గాల కోసం చివరి శ్వాస వరకు జీవించిన మహనీయుడు చిర్రవూరి లక్ష్మినర్సయ్య అని పేర్కొన్నారు. భగత్ సింగ్ ఉరి తీసిన సమయంలోనే దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే జైలు కు వెళ్లి శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. జైల్ లో వుండి ఆనాడు ఖమ్మం టౌన్ లోని వార్డు మెంబర్ గా నామినేషన్ వేసి ఘన విజయం సాధించిన చరిత్ర ఆయనకు మాత్రమే దక్కిందని కొనియాడారు. అనంతరం ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా 35 సంవత్సరాలు సుదీర్ఘంగా నీతి, నిజాయితీ గా ప్రజా పరిపాలన అందించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శిగా పార్టీని అభివృద్ధి పరచడంలో ఆయన పాత్ర ఎంతో కీలకమన్నారు. నగరంలో మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసి టౌన్ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా ప్రజా పరిపాలన చేశారని తెలిపారు. ముందుచూపు తో ఆనాడే ఖమ్మంలో రహదారులు, డ్రైనేజీ లు, వీధిలైట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పించారని తెలిపారు. ఆయన చేసిన అభివృద్ధి నేటికీ ఖమ్మం నగరంలో కనపడుతుందని తెలిపారు. 40 సంవత్సరాలు ముందే తాగు నీరు కోసం దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ఆయన హయాంలో నిర్మాణం చేశారని నేటికీ దాని ద్వారానే ప్రజలకు తాగు నీరు అందుతుందని తెలిపారు. రాబోయే కాలంలో చిర్రావూరి లక్ష్మినర్సయ్య ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, నాయకులు బొంతు రాంబాబు, యర్రా శ్రీనువాసురావు, మాదినేని రమేష్, జబ్బర్, దొంగల తిరుపతిరావు, నవీన్ రెడ్డి, మెరుగు సత్యనారాయణ, ఖయ్యాం, నాగులు మీరా, బోడపట్ల సుదర్శన్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ సమగ్ర అభివృద్ధి కోరుతూ పాదయాత్ర

### ప్రారంభించిన కార్పొరేటర్ జ్యోతి రెడ్డి



**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఖమ్మం నగరపాలక సంస్థ కైకొండాయిగూడెం, పాండురంగాపురంలలోని ఒకటి, నాలుగు డివిజన్లలో విస్తరించి ఉన్న విద్యానగర్ సమగ్ర అభివృద్ధి కోరుతూ, కాలనీలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు శనివారం ఉదయం పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి జాతీయ పతాకాన్ని ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాలనీవాసి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బండి నరసింహారావు మాట్లాడుతూ గత 14 సంవత్సరాల నుండి ఈ కాలనీలో నివాసం ఉంటున్నప్పటికీ కార్పొరేషన్, ప్రభుత్వం ఏ విధమైన అభివృద్ధి చర్యలు చేపట్టలేదని, రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, వీధిలైట్లు అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు. రోడ్లకు నెంబర్లు కేటాయించి బోర్డులు పెట్టడం కూడా కనీసం చేయలేదని, దానితో కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వర్షాకాలంలో మురుగునీరు ఎక్కడకక్కడ నిలిచిపోయి దోమలతో రోగాలు వ్యాప్తి చెందడంతో పాటు బురద రోడ్లు వలన వాహనాల్లో వెళ్లే వారు జారి పడిపోయిన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ 'సిటీజెన్ బడ్డీయాప్ లో' విద్యానగర్ పేరు చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కాలనీలో నివసిస్తున్న ప్రజల సమస్యల మీద సర్వే నిర్వహించి ఖమ్మం కార్పొరేషన్ మేయర్ కు, కమిషనర్ కు ప్రాతినిధ్యాలు చేశామన్నారు. కాలనీలో 250 ఇళ్ళు, 350 కి పైగా కుటుంబాలు, 1200 జనాభా నివసిస్తున్నప్పటికీ, ఖమ్మం, పాలేరు రెండు నియోజకవర్గాల్లో విస్తరించి ఉన్నప్పటికీ మారుమూల గ్రామాల కన్నా అధ్వాన్నంగా ఉందని, తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని, సమస్యల పరిష్కారానికి ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులతో పాటు ఖమ్మం, పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులుగా ఉన్న ఇరువురు మంత్రులు ప్రాధాన్యతనిచ్చి కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ హాజరైన నాలుగో డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం తన శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నానని,రోడ్లు, డ్రైనేజీ ఏర్పాటు చేస్తున్నాని మిగిలిన సమస్యల పరిష్కారం కోసం కూడా కాలనీవాసులతో కలిసి పాటుపడతానని హామీ ఇచ్చారు. టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర రావు, రైతు సంఘం నాయకులు బత్తిన ఉపేంద్ర సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బానోత్ బాలు నాయక్, జాలాది లెనిన్, గోదా వెంకట నాగమల్లేశ్వరరావు, బండి నాగేంద్ర, వసుంధర, తూము రాంబాబు, రబ్బానీ,జగదీష్, వెంకటేశ్వరరెడ్డి, రేగులగడ్డ రామరావు, బసవ నాగేశ్వర రావు, పద్మ, పద్మారాణి, శ్రీనివాస్, మస్తాన్ బి, శంకర్రావు, కృష్ణ, మహేష్, నారాయణరావు, ఉద్దండు షరీఫ్, సోమయాచారి, రమేష్, రాములు, డాక్టర్ వెంకటేశ్వర్లు, అపర్ణ, సరిత, రవికిరణ్, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రభుత్వం విఫలం

### పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌వి రాకేష్

**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి విక్రయాలు విచ్చలవిడిగా పెరిగిపోయాయని, వీటి నియంత్రణలో ప్రభుత్వం విఫలమైందని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వి రాకేష్ పేర్కొన్నారు. ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతలోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లోనూ పాఠశాలల కళాశాలలో చేరువ వరకు వెళ్లాయంటే యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున బలవుతున్నారని అర్థం చేసుకోవచ్చనన్నారు. వీటి నియంత్రణకై ప్రభుత్వాలు బాధ్యతగా పనిచేయడం లేదనేది వాస్తవమన్నారు. యువత భవిష్యత్తుని కాపాల్సిన పాలకవర్గాలు, ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకుండా బీరు బ్రాందీ వైన్ షాపులకు పర్మిషన్ ఇస్తూ వ్యాపారులకు మేలు చేసి యువతకు నష్టం చేసే ప్రకియను చేస్తున్నారని, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాల నిర్మూలనకై యువత ,విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. వాటి సరఫరా చేస్తున్న ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం, నిరుద్యోగ యువతను పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. 40 ఏళ్ల వయసున్న యువకులు ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతుంటే ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం మొద్దు నిద్ర విడటం లేదన్నారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

## లింక్డ్ఇన్' పై యస్‌బిఐటిలో అవగాహనా సదస్సు



**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు వ్యక్తిగత ప్రొఫైల్ ను కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాలలో ఐలెర్న్ శిక్షణా సంస్థ వారిచే నిర్వహించిన అవగాహనా సదస్సులో సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ ప్రతి విద్యార్థి లింక్డ్ ఇన్ పోర్ట్ ఫోలియో కలిగి ఉండాలని, పొందిన శిక్షణ సర్టిఫికెట్స్, చేసిన ప్రాజెక్ట్స్, సాధించిన ఇంటర్న్షిప్స్ వంటి వివరాలను అంతర్జాలంలో ఉంచాలని తద్వారా ఉద్యోగ సంస్థలకు తమ వివరాలు అందుబాటులో ఉండగలవని సూచించారు. లింక్డ్ఇన్, గిట్, గిట్ హబ్ వంటి సామాజిక మాధ్యమాలు విద్యార్థులు తప్పక కలిగి ఉండాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు అకౌంట్ తయారి, ఉద్యోగ, ఇంటర్న్షిప్ అన్వేషణలపై లింక్డ్ ఇన్ ద్వారా విద్యార్థులకు శిక్షణ ఇప్పించినట్లు తెలిపారు. మొదటి సంవత్సర విద్యార్థులందరితో ప్రొఫైల్ ఖాతాలు తెరిపించి వారి వ్యక్తిగత వివరాలను ఎలా నమోదు చేయాలో ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా అందించగలిగామని తెలిపారు. ఇంటర్నెట్ ద్వారా ప్రపంచం ఓ కుగ్రామం లా మారిందని, ఎక్కడినుంచైనా ఎవరి నైనా సులువుగా తెలుసుకోగలమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రాజ్ కుమార్ తెలిపారు. ఉద్యోగ సంస్థలు అభ్యర్థులను ఎంపికచేసే విషయంలో అంతర్జాలంలో అందుబాటులో ఉంచిన వివరాలను గమనిస్తారని కనుక విద్యార్థులు తమ సర్టిఫికెట్స్, ఇంటర్న్షిప్, ప్రాజెకట్స్ ఎప్పటికపుడు ఇంటర్నెట్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐలెర్న్ సంస్థ సి.ఒ.ఒ. శ్రీరామ్, హెచ్. ఆర్. మేనేజర్ జె. రేణురామన్, బి.డి.యమ్. యస్.కె. మన్సూర్, కళాశాల ఇన్నోవేషన్ సెల్ హెడ్ డా॥ మురళిమోహన్, కోఆర్డినేటర్ పి. అశ్విని, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, డాక్టర్ జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 15 నుండి ఉన్నత విద్యాసంస్థల నిరసన



**ఖమ్మం, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఈ నెల 15 నుండి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఉన్నత విద్యాసంస్థలు నిరసన తెలుపనున్నాయి. డిగ్రీ, పిజి, ఫార్మసి, బి.ఈడి, యం.బి.ఎ., యం.సి.ఎ., ఇంజనీరింగ్ విద్యాసంస్థల రాష్ట్ర ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు స్థానిక యస్.బి.ఐ.టి. అటానమస్ కళాశాలలో జిల్లా ఇంజనీరింగ్ విద్యా సంస్థల యాజమాన్యాల అధ్యక్షుడు చలసాని సాంభశివరావు అధ్యక్షతన ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఫీజు రీయింబుర్స్ మెంట్ సమస్య అనేది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సంబంధించినదని యాజమాన్యాలకు సంబంధించినది కాదని, ప్రభుత్వ నిర్ణయాల వల్ల కళాశాలను నడపటం కష్టతరంగా మారిందని తెలిపారు. అట్టడుగు బలహీన వర్గాలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన ఒపెన్ కేటగిరీ విద్యార్థులకు కూడ ఉపయోగపడి వారి జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకొనివెళ్ళడంలో కీలకంగా ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కీమ్ గత 3 సంవత్సరాలుగా ప్రభుత్వ నిర్లక్ష వైఖరి తో కళాశాల యాజమాన్యాలు ఆర్థికంగా చితికిపోయి నాణ్యమైన విద్యను అందించటం క్లిష్టతరంగా మారిందని తెలిపారు. ఈ సందర్భంగా చేపట్టే నిరసన కార్యక్రమాలలో భాగంగా సోమవారం రోజు మధ్యహ్నాం ఖమ్మం లోని అన్ని విద్యాసంస్థల విద్యార్థులను విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెంటర్లో గల అంభేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపనున్నట్లు పేర్కొన్నారు. మంగళవారం ధర్నాచౌక్ నందు నిరాహార దీక్షను చేపట్టి తదుపరి కార్యక్రమాన్ని ఆ రోజు ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.బి.ఐ.టి. కృష్ణ, విజయ కాలేజి ఉషాకిరణ్, శ్రీ చైతన్య శ్రీధర్, ప్రియదర్శిని నవీన్, మ్యాక్స్ కాలేజి సత్యనారాయణ, డిగ్రీ కళాశాలల భాధ్యులు ప్రభాకర్ రెడ్డి, ఇతర విద్యాసంస్థల యాజమాన్యాలు పాల్గొన్నారు.

మనం



# పాలేరు

కూసుమంచి - నేలకొండపల్లి- ఖమ్మం రూరల్ - తిరుమలాయపాలెం



## తహశీల్దార్ ఆఫీస్ ముట్టడి విజయవంతం చేయాలి

**ముదిగొండ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ముదిగొండ మండల కేంద్రంలో పద్మశ్రీ అవార్డ్ గ్రహీత వికలాంగుల మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని నిర్దేశించి ముదిగొండ మండలంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది వికలాంగుల హక్కుల పోరాటానికై అందరు ఉద్యమం లో పాల్గొనాలని కోరారుఈ యొక్క కార్యక్రమంలో ముందుగా ముఖ్య అతిథులుగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు ఇనప ఉపేందర్ పాల్గొనడం జరిగింది అలాగే ఈ యొక్క కార్యక్రమంలో వృద్ధులు వికలాంగులు మరి ముఖ్యంగా ఎమ్మార్పీయస్,ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారుముదిగొండ మండల వికలాంగుల పోరాట సమితి అధ్యక్షులు గుంజులూరి రాంబాబు అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు సైదా ఫాషా, ముదిగొండ గ్రామ అధ్యక్షులు కట్టకూరి రాంప్రసాద్,ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ నాయకులు పడిశాల నాగేశ్వరావు ,ఎల్ భద్రం, గూడూరి వీరస్వామి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

## డిగ్రీ ప్రవేశాల చివర విడత షెడ్యూల్ విడుదల

**దోస్త్ స్పాట్ మరియు వన్ టైం స్పెషల్ స్పాట్ అవకాశం**

**ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. పరంజ్యోతి**

**దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్యామ్ ప్రసాద్**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి దోస్త్ స్పాట్ అడ్మిషన్లు ప్రారంభమైనవని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. ఈ నెల 12 నుంచి కాలేజీలు, కోర్సుల వారీగా ఖాళీగా ఉన్న స్థానాలను కాలేజీ నోటీసు బోర్డులు, వెబ్ సైట్లలో ఉంచారు. ఈ నెల 15, 16 తేదీల్లో స్పాట్ అడ్మిషన్స్ జరుగుతాయి. 17న అడ్మిషన్ పొందిన విద్యార్థుల వివరాలను కాలేజీలు దోస్త్ ఆన్ లైన్ పోర్టల్ లో అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. అలాగే కాలేజీ లో ఇంకా మిగిలిపోయిన సీట్ల కోసం ఈనెల 18, 19వ తేదీల్లో వన్ టైమ్ స్పెషల్ స్పాట్ అడ్మిషన్ రౌండ్ నిర్వహిస్తారు. ఈ రౌండ్ లో మొదట లోకల్ అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తారు. స్పాట్ అడ్మిషన్లలో ప్రవేశం పొందిన వారికి ఫీజు రీయింబర్స్ మెంట్ వర్తించదు. విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో కళాశాలలోని కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. శ్యామ్ ప్రసాద్ లేదా నాగసుధ ను సంప్రదించగలరు. మరింత సమాచారం కోసం 9885079090, 9550272092 లేదా కళాశాల ఆఫీసును సంప్రదించగలరు.

## గోయాజ్ జ్యులరీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన తంబూరి దయాకర్ రెడ్డి

**తిరుమలాయపాలెం , సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** ఖమ్మం పట్టణం బైపాస్ రోడ్లోని వరమహాలక్ష్మి షాపింగ్ మాల్ పక్కన ఉన్న పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ కాంప్లెక్స్ బిల్డింగులోనీ నూతన గోయాజ్ సిల్వర్ జ్యులరీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. వారితోపాటు చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం కూసుమంచి నేలకొండపల్లి ఖమ్మం రూరల్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



## మహావీరయోధుడు "షోయబ్ ఉల్లాఖాన్" కి ఘన నివాళులు

**బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి బిజెపి జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్**

**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ):** తిరుమలాయపాలెం, తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయ పాలెం మండలంలోని సుబ్లేడు గ్రామంలో బీజేపీ నేతలు మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ కి ఘనంగా నివాళులు అర్పించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పరాక్రమంగా పోరాడి ఇమ్రోజ్ పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం నూరిపోసిన మహావీరయోధుడు సోయబ్ ఉల్లాఖాన్ జన్మస్థలమైన సుబ్లేడు గ్రామంలోని ఆయన విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి గౌరవం తెలియజేశారు. సెప్టెంబర్ 17న కేంద్రం అధికారికంగా నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవానికి ముందుగా రాష్ట్రవ్యాప్తంగా వీరయోధుల స్మారక స్థూపాలను సందర్శించే కార్యక్రమంలో భాగంగా ఈ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవరావు, జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జిల్లా కన్వీనర్ నున్న రవికుమార్ బిజెపి నాయకులు కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు రవి రాథోడ్ వీరు గౌడ్ హట్యా నాయక్ గద్దం వెంకటేశ్వర్లు నకిరికంటి భద్రం మేగద గోపి ఇందూరి మహేష్ ఉపేందర్ రెడ్డి నల్లగట్టు ప్రవీణ్



షరీఫుద్దీన్ పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు . జిల్లా కన్వీనర్ నున్నా రవికుమార్ (పాలేరు బీజేపీ మాజీ అసెంబ్లీ అభ్యర్థి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు సుబ్లేడు గ్రామ ప్రజలు, రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధాని జన్మదినాన సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి

**యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మాస శ్రీనివాస్**

**తిరుమలాయపాలెం• సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** భారత ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సెప్టెంబర్ 17 సందర్భంగా అక్టోబర్ 2 వరకు 15 రోజుల పాటు నిర్వహించవలసిన సేవ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్ పేర్కొన్నారు బిజెపి జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర శాఖ సూచనలతో శనివారం మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామంలో సన్నాహక సమావేశం మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా యువ మోర్చా రాష్ట్ర



కార్యవర్గ సభ్యులు నలమాస శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుండా శ్రీనివాస రెడ్డి, పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి మండలం ప్రధాన కార్యదర్శి నల్లగట్టు శ్రీనివాస్, వీరభద్రం సందీప్ శరత్ సంతోష్ మహేష్ తదిదారులు పాల్గొన్నారు.

## ముగ్గురు మంత్రులున్నా తప్పని యూరియా కష్టాలు

**కూసుమంచి, సెప్టెంబర్ 13 ( మనం న్యూస్ ) :** ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా రైతన్నలకు జిల్లాలో యూరియా కష్టాలు తప్పడం లేదని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ విమర్శించారు. శనివారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనం నుండి కూసుమంచి ప్రధాన రహదారి, నేలకొండపల్లి రోడ్డు వెంబడి రైతులతో కలిసి సిపిఎం, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖాళీ యూరియా బస్తాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు, అనంతరం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ. రైతులు వరి నాట్లు వేసిన దగ్గర నుండి నేటి వరకు రైతులు యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారని, రైతుల నుంచి వేసంగి పంటలను కొనుగోలు చేసిన సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ ఆ బోనస్ రైతులకు అందలేదని, మండలంలో రైతులకు సుమారు 6 కోట్ల బోనస్ డబ్బులు రావాలని, వాటికోసం రైతులు ఎదురుచస్తున్నారని, జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో రైతన్నలకు యూరియా కష్టాలు తీరడం లేదని, మండలంలో రైతులకు రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన ధాన్యంకు బోనస్ బకాయిలను రైతు ఖాతాలో వెంటనే జమ చేయాలని, యూరియాను రేషన్ లా కాకుండా రైతులకు పంటలకు సరిపడేలా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గంలో ప్రత్యేక యూరియా సెంటర్లను ఏర్పాటు చేసి రైతులకు యూరియాను అందిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతున్న ఆచరణలో రైతులకు ఏమాత్రం యూరియా అందడం లేదని ఇది ముగ్గురు మంత్రులకు సిగ్గుచేటు అని అన్నారు. పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా యూరియా కోసం సబ్ సెంటర్లు, సొసైటీల దగ్గర తెల్లవారుజామున నుండే క్యూ లైన్లు కట్టి, కూపన్లు తీసుకోవడం ఒక ఎత్తు అయితే, తర్వాత యూరియా బస్తాలు తీసుకోవడం మరో కష్టంగా మారిందని రైతులు వ్యవసాయ పనులు వదిలిపెట్టి యూరియా కోసం పంటలను పట్టించుకునే పరిస్థితి కూడా లేకుండా పోయిందని, దీంతో పంటలు దెబ్బతింటున్నాయని ఆయన విమర్శించారు.

**ఏచూరి, చిర్రావూరి లకు నివాళులు..**

భారత విప్లవోద్యమ ధ్రువతార సీతారాం ఏచూరి, చిర్రావూరి లక్ష్మీనారాయణ ల ఆశయాలను ముందు తీసుకెళ్లాలని సిపిఎం



పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో శనివారం సిపిఎం అఖిలభారత మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, ఖమ్మం మాజీ మున్సిపల్ చైర్మన్ చిర్రావూరి లక్ష్మీ నారాయణ లకు వర్ధంతి సభ సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఏచూరి, చిర్రావూరి చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్తమాన భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన అతి కొద్ది రాజకీయ నాయకుల్లో సీతారాం ఏచూరి ఒక్కరిని తెలిపారు. అలాగే భారత స్వతంత్ర ఉద్యమంలో, ఎమర్జెన్సీ రోజుల్లో ఎన్నో కష్టాలను అనుభవించి, కమ్యూనిస్టు పార్టీ తన కుటుంబం గా పార్టీ కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి, ప్రజల కోసం ఎన్నో ఉద్యమాలను నిర్మించి, ప్రజల కోసమే నిరంతరం శ్రమించిన వ్యక్తి ,35 సంవత్సరాలు ఖమ్మం మున్సిపల్ చైర్మన్ గా పనిచేసిన వ్యక్తి చిర్రావూరి ఆశయాలను పార్టీ కార్యకర్తలు ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మల్లెల సన్మతరావు, శీలం గురుమూర్తి, యడవల్లి రమణారెడ్డి, బిక్కసాని గంగాధర్, కర్లబాబు, చేగొమ్మ సొసైటీ చైర్మన్ బదేటి శీను, మండల కమిటీ సభ్యులు వెంగళరావు, వీరారెడ్డి, జవ్వాజి శ్రీను, బాబు, వెంకటయ్య, శేషయ్య, సురేష్, ఉపేందర్, సోషల్ మీడియా ఇన్చార్జి కార్తీక్, ఆఫీస్ సెక్రటరీ ప్రసాద్, సిపిఎం పలు గ్రామాల కార్యదర్శులు, రైతు లు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# భారత మేధావుల్లో అత్యంత మేధావి సీతారాం ఏచూరి



**సెక్యులర్, డెమోక్రసీ పాలన కోరుకున్న ఉత్తమ రాజ్యసభ సభ్యులు సీతారాం ఏచూరి**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**వైరా, సెప్టెంబర్ 13( మనం న్యూస్)**

భారత మేధావుల్లో అత్యంత మేధావి సీతారాం ఏచూరి అని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కొనియాడారని అన్నారు. శనివారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బోడేపూడి భవనంలో సిపిఐ(ఎం) అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సీతారాం ఏచూరి మొదటి వర్ధంతి సభ పార్టీ పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూసెక్యులర్, డెమోక్రసీ పాలన కోరుకున్న ఉత్తమ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు. అనంతరంజిల్లా కార్యం్ర్యివర్గ సభ్యులు బొంతు రాంబాబు మాట్లాడు తూ విద్యార్థి దశ నుండి ఎస్ఎఫ్ఐలో అనేక పోరాటాలు నిర్వహించిన సీతారాం ఏచూరి అంచెలంచెలుగా ఎదిగి సిపిఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ అనారోగ్యంతో మృతి చెందడం జరిగిందని అన్నారు. పార్టీలో విస్తృతంగా ప్రజా ఉద్యమాలను చేపడుతూ పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడిగా ప్రజా సమస్యలపై దేశంలో మారుతున్న ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా రాజ్యసభలో తాను చేసిన ఉపన్యాసాలు భారత ప్రజలు మరవలేనివని, నేటి ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఉత్తమ రాజ్యసభ గౌరవం దక్కించుకున్న గొప్ప మేధావి, ఆదర్శ నేత, ప్రజా నాయకుడు సీతారాం ఏచూరి అన్నారు. ఇటువంటి గౌరవం పొందడం కమ్యూనిస్టు పార్టీలో ఉన్న వారికే సాధ్యమన్నారు. సెక్యులర్, డెమోక్రసీ పాలన కోసం భారతదేశంలో సెక్యులర్ రాజకీయ పార్టీలను ఇండియన్ బ్లాక్ పేరుతో ఒకే వేదికగా ఏర్పాటు చేసిన గొప్ప మేధావి అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఏచూరి ఆలోచన విధానాన్ని సమర్థిస్తూ ప్రస్తుత . ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యురాలు మచ్చా మణి, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరావు, నాయకులు పారుపల్లి కృష్ణారావు, పైడిపల్లి సాంబశివరావు, బొంతు సమత, కొంగర సుధాకర్, సంక్రాంతి నరసయ్య, అనుమోలు రామారావు, కామినేని రవి, తోట కృష్ణవేణి, సంక్రాంతి పురుషోత్తమరావు, ఓర్సు సీతారాములు, పాపగంటి రాంబాబు, బత్తుల ప్రమీల, పారుపల్లి శ్రీనాథ్ బాబు, సంక్రాంతి చంద్రశేఖర్, మాడపాటి మల్లికార్జునరావు, వడ్లమూడి మధు, సంక్రాంతి వినయ్, ఎస్.డి పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ దివస్ కార్యక్రమం

**కారేపల్లి,సెప్టెంబర్13(మనం న్యూస్):** సింగరేణి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ హిందీ దివస్ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. హిందీ ఉపాధ్యాయురాలు షాహి న సుల్తానా హిందీ భాష దినోత్సవ నేపథ్యం, భాష ప్రాముఖ్యత,భాష నైపుణ్యత, గొప్పతనం గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు.ఈ సందర్భంగా హిందీ కవుల డ్రాయింగ్, పద్య పఠనం, పాటల పోటీలను నిర్వహించారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ సౌజన్య బహుమతులను అందజేశారు.బోధన సిబ్బంది సి.హెచ్ ఝాన్సీ,స్వాతి, విజయ మమత,విజయలక్ష్మి పాల్గొన్నారు.

## గురుకులంలో డిగ్రీ ఫస్ట్ ఇయర్ స్పాట్ అడ్మిషన్స్



**కొణిజర్ల,సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** కొణిజర్ల మండల పరిధిలోని గిరిజన సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్స రంలో చేరేందుకు స్పాట్ అడ్మిషన్స్ ఈ నెల 15,16 తేదీ లో జరుగుతాయని ఆసక్తి గల విద్యార్థులు కళాశాల నందు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తీసుకుని రాగలరని కళాశాల ప్రిన్సిపాల్ కె రజనీ ప్రకటనలో తెలిపారు.

## 17న ఖమ్మంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సభ



**కొణిజర్ల,సెప్టెంబర్13 (మనం న్యూస్)**

ఈ నెల 17న ఖమ్మంలో భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు ముగింపు సభ జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. కొణిజర్ల పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశం పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు దొడ్డపనేని కృష్ణార్జున రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాడు నిజాం సర్కార్ వెట్టి చాకిరి కి వ్యతిరేకంగా భూమి పంచాలని, విముక్తి కోసం కమ్యూనిస్టుల నాయకత్వాన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నడిపి దొరల గడీల నుంచి వెళ్ళగొట్టి పది లక్షల ఎకరాల భూమి పంచి వెట్టిచాకిరి నుంచి విముక్తి కల్పించిన చరిత్ర కమ్యూనిస్టులదని తెలిపారు. ప్రజా పోరాటాల చరిత్రను బిజెపి వక్రీకరించి మతాల మధ్య హిందూ ముస్లిం అని చిత్రీకరించడం దుర్మార్గమైన చర్యని ఆయన విమర్శించారు, ఆనాటి ఉద్యమ చరిత్రలో కమ్యూనిస్టులు నాలుగువేల మంది బలిదానం అయ్యారని గుర్తు చేశారు. సాయుధ పోరాటంలో ఖమ్మం జిల్లా కీలక పాత్ర పోషించిందని తెలిపారు, చరిత్రను గుర్తు చేస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 17న భక్త రామదాసు కళాక్షేత్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల ముగింపు సభ వేలాది మందితో జరుగుతుందని, సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం అఖిలభారత ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ, కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు, పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో భాగంగా సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని ప్రభుత్వాలు వాటి పరిష్కారం కోసం కృషి చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు, రైతులకు సరిపడా యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు రోడ్లు దెబ్బతిని ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని రోడ్ల సమస్యపై ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలను సిపిఎం ఆధ్వర్యంలో చేపడతామని ప్రజలు భాగస్వా ములు కావాలని కోరారు, ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, సీనియర్ నాయకులు కొప్పుల కృష్ణయ్య, డివిజన్ కమిటీ సభ్యులు తాతా పద్మ, బోయినపల్లి శ్రీనివాసరావు, చింతపల్లి ప్రసాద్, లింగాల దానయ్య, చింత నిప్పు నరసింహారావు, బానోతు హరిచంద్, తాళ్లపల్లి విజయ,వీరభద్రం, షేక్ అఫ్జల్, దారాగాని రాములు, బుర్రి గోపయ్య, రామారావు, నాగేశ్వరరావు, నాగయ్య,పాల్గొన్నారు,

## హాస్టల్ దినసరి కూలీల డిమాండ్లను నెరవేర్చాలి



**కారేపల్లి,సెప్టెంబర్ 13 (మనం న్యూస్):**రెండు రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వ వసతి గృహాల దినసరి కూలీల నిరవధిక సమ్మెపై ప్రభుత్వం వెంటనే స్పందించి దినసరి కూలీల డిమాండ్లను నెరవేర్చి,సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు కే.నరేంద్ర,ఐ ఎఫ్ టి యూ జిల్లా నాయకులు భూక్యా శివనాయక్ శనివారం డిమాండ్ చేశారు. సింగరేణి మండలంలో శాంతినగర్,మేకల తండా ఆశ్రమ పాఠశాలలు, కారేపల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ కళాశాలల బాలికల వసతి గృహాల వద్ద నిర్వహిస్తున్న సమ్మె కేంద్రాలను సందర్శించిన నరేంద్ర,శివనాయక్ సమ్మె చేస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడారు.గత అనేక సంవత్సరాలుగా హాస్టల్ దినసరి కూలీలుగా పనిచేస్తున్న వేతన జీవులకు గత 30 సంవత్సరాలుగా కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు చెల్లించే వారిని 2021లో జీవో నెంబర్ 64 తీసుకొని వచ్చి కొత్త పద్ధతిలో వేతనాలు చెల్లించడం వలన సగానికి సగం వేతనాలు తగ్గిపోతున్నాయని తెలిపారు.హాస్టల్ డైలీ వేజ్ వర్కర్స్ కు రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు.ఈ సమ్మెలో యూనియన్ నాయకులు బొమ్మల అనంత రాములు, నందియా, మాత్య, సారంగి, పద్మ, సరస్వతి, కళావతి,లక్ష్మి పాల్గొన్నారు.

మనం



# వైరా

**వైరా - కారేపల్లి- కొణిజర్ల - ఏన్కూరు - జూలూరుపాడు**

## మృతుని కుటుంబానికి బీమా చెక్కు అందజేత



**వైరా, సెప్టెంబర్ 13( మనం న్యూస్):**

వైరా మున్సిపాలిటీ బీసీ కాలనీకి చెందిన మర్శకట్ల వెంకటేశ్వర్లు ప్రమాదంలో మృతి చెందాడు.వైరా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా సోమవరం బ్రాంచ్ లో అకౌంట్ ఉండటంతో వెంకటేశ్వర్లు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమ రూ436 బీమా చెల్లించాడు . మృతుని కుటుంబానికి 2లక్షల చెక్కును బ్రాంచ్ మేనేజర్ అందజేశారు. సందర్భంగా బ్యాంకు మేనేజర్ వేణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి యోజన పథకాలలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది భరత్ ,బ్యాంకు మిత్ర రమేష్, వెంకటి, స్నేహ పాల్గొన్నారు.

## విజయ కాలేజ్ లో స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమం



**కొణిజర్ల, సెప్టెంబర్13 (మనం న్యూస్):** మండలంలోని విజయ ఇంజనీరింగ్ కళాశాలలో మొక్కలు నాటి కార్యక్రమం, స్వచ్ఛ పఖ్వాడా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్పర్సన్ పారుపల్లి విజయలక్ష్మి, ప్రిన్సిపల్ డా.వి. చిన్నయ్య పాల్గొని కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అలాగే విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కలిసి కళాశాల పరిసరాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ చైర్పర్సన్ పారుపల్లి విజయ లక్ష్మి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించుకోవచ్చని అన్నారు.ప్రిన్సిపల్ డా. వి. చిన్నయ్య మాట్లాడుతూ, స్వచ్ఛమైన పచ్చదనంతో నిండిన కళాశాల వాతావరణం విద్యార్థులకు అభ్యాసానికి అనుకూలమని ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆయేషా తరుణం,డీన్ డాక్టర్ డి. శ్రీనివాసరావు, ఏఓ డాక్టర్ ఫరీద్ బాబా, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ కో–ఆర్డినేటర్ ఎస్. బాబులాల్ వివిధ విభాగాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏలూరి కి అధికారులు ఘన సన్మానం

**ఖమ్మం,సెప్టెంబర్13(మనం న్యూస్):** సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న తెలంగాణ సివిల్ సర్వీసెస్ "జాయింట్ స్టాఫ్ కౌన్సిల్" ఏర్పాటులో కీలక భూమిక వహించిన టి జి ఈ జేఏసీ సెక్రెటరీ జనరల్ అండ్ టీజీవోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావును శనివారం తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో కలసి ఘనంగా సన్మానించారు.పలువురు మాట్లాడుతూ జిల్లాలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలను కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ జాయింట్ సెక్రెటరీ హరికృష్ణ కోనార్, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం ఖమ్మం జిల్లా అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి ఎన్.నాగేశ్వరరావు,కోశాధికారి కె.తిరుపతిరావు, సెంటర్ ఫోరం బాధ్యులు పి.హనుమంతరావు,వసతి గృహ సంక్షేమ అధికారులు సి.హెచ్.నాగమణి, బి.వసంత,మాధురి,బాలాజీ, నరసింహా రావు, రమాదేవి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



**తల్లాడ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):**–కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే నిరుపేదలు, అర్హులు కు సంక్షేమ పథకాలు అందుతున్నాయని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. శనివారం తల్లాడ రైతు వేదికలో రూ2.40 లక్షలు విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు, రూ.73 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంక్షేమ పథకాలకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో బలహీన వర్గాలకు ఎటువంటి న్యాయం జరగలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ ఐ భాస్కర్ నాయక్, నూతనకల్ సొసైటీ ఛైర్మన్ తూము వీరభద్రం, దగ్గుల రఘుపతి రెడ్డి, జక్కంపూడి కిషోర్, రాయల రాము, కటికి కిరణ్, గుర్రం శ్రీను, అడపా అనిల్ పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు



**చింతకాని, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ప్రభుత్వ షెడ్యూల్ కులాల బాలుర వసతిగృహం నాగులవంచలో తల్లిదండ్రుల సమావేశము మరియు విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు .వసతి గృహ సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి వసతి సౌకర్యాలను ఉపయోగించుకొని మీ పిల్లల భవిష్యత్తు కొరకు తోడ్పడాలని, పిల్లలకు స్లిప్పర్లు, షూస్ ,నోట్ బుక్స్, దుస్తులు, బ్లాకెట్స్, కార్పెట్స్ అందించినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం పదో తరగతి పరీక్షల్లో నూటికి నూరు శాతం విజయం సాధించినట్లు ఆయన తల్లిదండ్రులకు వివరించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వేణుమాధవ్ హాస్టల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణిస్తారని ఆయన వివరించారు .మంచి అలవాట్లు ,వ్యక్తిగత పరిశుభ్రత ,పరిసరాల పరిశుభ్రత గురించి విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు వివరించారు. కార్యక్రమంలో సంక్షేమ అధికారి కొత్త వెంకటేశ్వరరావు, వైద్యాధికారి డాక్టర్ వేణుమాధవ్ ,బి

మనం
మధిర
మధిర- ఎర్రుపాలెం - బోనకల్- చింతకాని - ముదిగొండ





## ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలి

**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఫోటోగ్రాఫర్లు ఐకమత్యంగా ఉండాలని జిల్లా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు మారగాని వెంకట్ అన్నారు ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు ఉపాధ్యక్షులు ప్రమాణ స్వీకారోత్స వంలో భాగంగా ఆయన ఎర్రుపాలెం మండల అధ్యక్షుడు హరినాథ్, ట్రెజరర్ కార్యదర్శులను సన్మానించి మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు సంఘటితంగా పనిచేసే తోటి ఫోటోగ్రాఫర్లకు టెక్నికల్ గా ఉపయోగపడే విధంగా సాయం చేయాలని పోటీ ప్రపంచంలో అనునిత్యం పోటీపడుతూ టెక్నాలజీని అందుకొని అప్డేట్ అవ్వాల్సిన ఆవశ్యకత ఉన్నదని ఆయన అన్నారు. జింకల హరినాథ్ మాట్లాడుతూ మండలంలో ఉన్న అందరి ఫోటోగ్రాఫర్లకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తూ సంఘాన్ని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మురళీధర్ మండల సభ్యులు మహేష్ మోహన్ రావు గడ్డం గద్దణుగు శ్రీనివాసరావు రాజారెడ్డి నాగేశ్వరావు సీతారాం ప్రసాద్ బాలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు జియావుద్దీన్ కి ఘన నివాళి



**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఖమ్మం జిల్లా కేంద్రంగా జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఇటీవల అమరులైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ నాయకులు కామ్రేడ్ జియావుద్దీన్ మధిర డివిజన్ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు షేక్ నాగూర్ వలి జి.రామకృష్ణ ఎ.వినోదరావు బి.నాగరాజు ఇ.వీరయ్య మాదల.ప్రసాదరావు రంగారావు లంకా నాగేశ్వరరావు నీలం సైదా రావు తదతరులు ఘన నివాళి అర్పిస్తూ అంజలి ఘటించారు యూటీఎఫ్ భవన్ లో జరుగుతున్న జిల్లా కమిటీ సమావేశంలో సిపిఎస్ రద్దు పెండింగ్ బిల్లుల విడుదల గురుకుల ఉపాధ్యాయుల టైం టేబుల్ మార్పు టెట్ విషయమే సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం 40 మంది విద్యార్థులున్న ప్రతి పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడు తదితర డిమాండ్ల సాధన కోసం ఈ సమావేశం లో పలు తీర్మానాలు చేశారు.

**మధిర:** ఖమ్మం జిల్లా కేంద్రంగా జరుగుతున్న టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో ఇటీవల అమరులైన టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ నాయకులు కామ్రేడ్ జియావుద్దీన్ కు మధిర డివిజన్ నాయకులు షేక్ నాగూర్ వలి,అనుమోలు కోటేశ్వరావు,జి.రామకృష్ణ ఎ.వినోదరావు, బి.నాగరాజు,ఇ.వీరయ్య, మాదల.ప్రసాదరావు, రంగారావు, లంకా నాగేశ్వరావు,నీలం సైదారావు తదతరులు ఘన నివాళి అర్పిస్తూ అంజలి ఘటించారు.యుటిఎఫ్ భవన్ లో జరుగుతున్న జిల్లా కమిటీ సమావేశంలో సిపిఎస్ రద్దు, పెండింగ్ :బిల్లుల విడుదల, గురుకుల ఉపాధ్యాయుల టైం టేబుల్ మార్పు, టెట్ విషయమే సీనియర్ ఉపాధ్యాయులకు న్యాయం, 40 మంది విద్యార్థులున్న ప్రతి పాఠశాలలో తరగతికొక ఉపాధ్యాయుడు తదితర డిమాండ్ల సాధన కోసం పలు తీర్మానాలు చేశారు.

## మెగా జాతీయ లోక్ అదాలత్‌లో 732 కేసులు పరిష్కారం

**మధిర టౌన్, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మధిర కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మెగా జాతీయ లోక్ అదాలత్ లో 732 కేసులు పరిష్కరం అయ్యాయని మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ ఎన్. ప్రశాంతి తెలియ జేసారు. ఇందులో భాగంగా 2 బెంచీలు ఏర్పాటు చేయబడ్డాయి. లోక్ అదాలత్ లో భాగంగా మామ కోడలైన లంక వెంకటేశ్వర్లు, లంక రాధ మధ్య భూ



తగాధని పరిష్కరించి అవార్డు కాపీ అందజేయ డం జరిగింది. ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు 428 కేసులు అలాగే అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు లో 299 కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ అబ్రహం, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జున్ను భద్రయ్య, బార్ ప్రెసిడెంట్ బి పుల్లారావు, మధిర టౌన్ , రూరల్, ఎర్రుపాలెం ఎస్సైలు పాల్గొన్నారు. సీనియర్ జడ్జి యన్.ప్రశాంతి మాట్లాడుతూ కక్షీదారులు తమ సమయాన్ని, ధనాన్ని వృధా చేసు కోకుండా రాజీపడదగినటువంటి కేసులు రాజీ పడాలని, రాజీమార్గమే–రాజమార్గమని అన్నారు. జాతీయ లోక్ అదాలత్ ప్రతి మూడు నెలలకొకసారి జరుగుతుందన్నారు.కేసులు రాజీ పడదగిన ట్లయితే ఎప్పుడైనా కొట్టివేయడం జరుగుతుందన్నారు. లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్, డ్రంక్ అండ్ డ్రైవ్, ఆక్సిడెంట్, లోన్, ఆస్తి తగాదాలు, తదితర కేసులు కొట్టివేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు కూడా లోక్ అదాలత్ ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, పిఎల్వీలు ,కక్షిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల రద్దీతో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం జమలపురం

**ఎర్రుపాలెం,సెప్టెంబర్ 13 ( మనం న్యూస్):** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం శనివారం భక్తుల రద్దీతో కీటకట లాడింది స్వామివారు అమ్మవార్లు ముత్యాల కవచ అలంకార రూపంతో భక్తులకు దర్శనమిచ్చారు.ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస శర్మ,అర్చకులు రాజీవ్ శర్మ ల ఆధ్వర్యంలో ఘనంగా పంచామృతా లతో సర్వాంగభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు స్వామివారికి అమ్మవార్లకు నిత్య కళ్యాణమను ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు భక్తులు స్వామివారి అమ్మవారి ఆలయాలతో పాటుగా వినాయకుని ఆంజనేయస్వామి శివాలయం,అయ్యప్ప స్వామి ఆలయాలను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించు కున్నారు మహిళలు పొంగళ్ళు చేసి స్వామివారికి నివేదన సమర్పించారు.మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామానికి చెందిన శ్రీ సత్య మారుతి కోదండ రామాలయ భజన బృందం సభ్యులచే హరినామ సంకీర్తన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఈవో కొత్తూరు జగన్మోహన్రావు,సీనియర్ అసిస్టెంట్ సోమయ్య జూనియర్ అసిస్టెంట్ కృష్ణ ప్రసాద్,వేద పండితులు పాల్గొన్నారు.





## బ్యూటిషన్ చీదిరాల శిరీష కు జాతీయస్థాయి ద్వితీయ బహుమతి

**మధిర, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** హైదరాబాద్ లో ఈ నెల 10వ తేదీన ఆల్ ఇండియా హెయిర్ అండ్ బ్యూటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మేకప్ పోటీలు బ్యూటెక్ ఎక్స్పో లో గ్రాండ్ గా జరిగాయి. ఈ పోటీలను చూసేందుకు వేలాది మంది హాజరయ్యారు. జాతీయ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో 300 మందికి పైగా బ్యూటీషయన్లు పాల్గొన్నారు. మధిర ఆర్.వి లో సిరి బ్యూటీ పార్లర్ నడుపుతున్న చీధిరాల శిరీష జాతీయ స్థాయి ద్వితీయ బహుమతి గెలుచుకుంది.ప్రెసిడెంట్ ఆఫ్ ఏఐ బిహెచ్ఏ హమీదా రసూల్ చేతుల మీదుగా షీల్డ్, సర్టిఫికెట్ తో పాటు మేకప్ కిట్ ను శిరీషకు బహూ కరించారు.మధిర లా ంటి చిన్న పట్టణంలో బ్యూటీ పార్లర్ నడుపు తున్న చిదిరాల శిరీషకు ద్వితీయ

## ఓటమి భయంతో భట్టి ప్రలోభాలకు దిగాడు

**బ్రోకర్లతో భట్టి చిల్లర రాజకీయాలు చేయిస్తున్నాడు**
**మధిరలో బిఆర్ఎస్ పార్టీని ఇంచు కూడా కదిలించలేవు**
**పోలీసులు ఫోన్లు చేసి మా నాయకులను బెదిరించాలని చూస్తున్నారా**
**గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడు అలా జరగలేదు**
**చింతకాని ముఖ్య నాయకుల సమావేశంలో**
**బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్**
**లింగాల కమల్ రాజు**



**చింతకాని, సెప్టెంబర్ 14(మనం న్యూస్):** చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని మండల కేంద్రంలోని శనివారం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇంచార్జ్,మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ భట్టి విక్రమార్క అధికార మదంతో,ఓటమి భయంతో..బిఆర్ఎస్ పార్టీ నాయకులను ప్రలోభాలకు గురిచేస్తున్నారు అని విమర్శించారు.కమిషన్లతో వచ్చే డబ్బులతో ప్రలోభాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మధిర నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని కదిలించడం భట్టి విక్రమార్క తరం కాదని కమల్ రాజు దుయ్యబట్టారు,అదేవిధంగా భట్టి విక్రమార్క చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.పోలీసులు,అధికార ులు కొంత మంది బిఆర్ఎస్ నేతలుకు ఫోన్ చేసి కాంగ్రెస్లో కి చేరాలని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు అని తన దెగ్గర ఆధారాలు కూడా ఉన్నాయని కమల్ రాజు ఆరోపిం చారు.వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని.. మిత్తితో సహా చెల్లిస్తాం అనిహెచ్చరించారు. సోషల్ మీడియా కార్యకర్తలకు ఫోన్ చేసి బెదిరిస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో చింతకాని మండల అన్ని గ్రామాల నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కమ్యూనిస్టులదే – చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి

**ఎర్రుపాలెం,సెప్టెంబర్13 (మనం న్యూస్):** హిందూ ముస్లిం పోరాటంగా చిత్రీకరణ ఏచూరి ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం ఏచూరి ప్రథమ వర్ధంతి సామినేని రామారావు 17 వ వర్ధంతి సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు కేంద్రంలో అధికారంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వ విధానాల వలన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని భూస్వామ్య రాచరిక వ్యవస్థలను తిరిగి మరల రావాలని బిజెపి కోరుకుంటుదని పెట్టుబడిదారీ వ్యవస్థ ఈ సమాజంలో శాంతిని కోరుకోదని తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తూ ముస్లిం హిందూ పోరాటంగా చిత్రీకరిస్తుందని రాబోయే భవిష్యత్తు కమ్యూనిస్టులుదే అని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలుసీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి,సామినేని రామారావు 17 వ వర్ధంతి సందర్భంగా ఎర్రుపాలెం మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సభను ఏర్పాటు చేశారు తొలుత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు నివాళులర్పించారు.



మనం



# కొత్తగూడెం

కొత్తగూడెం మున్సిపాలిటీ- చుంచుపల్లి - లక్ష్మీదేవిపల్లి - సుజాతనగర్

## రైటర్ బస్తీ గొల్లగూడెంలో గణేశుడి అన్నప్రసాదం

- భారీగా పాల్గొన్న వివిధ ప్రాంతాల ప్రజలు
- రుచికరమైన ఆహార పదార్థాలు
- అన్నదాన ఏర్పాట్లపై సంతోషం వ్యక్తం చేసిన భక్తజనం
- వార్డు పెద్ద ధర్మరాజు కుటుంబానికి, బ్రదర్స్ కు పలువురు అభినందనలు



**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రైటర్ బస్తీ గొల్లగూడెం ఏరియా హస్తం గుర్తు ఏరియా రైల్వే క్వార్టర్స్ నందు శనివారం గణేశుడి అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 31వ వార్డు కౌన్సిలర్ కోలాపూరి ధర్మరాజు ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన వినాయక ఉత్సవాలు విజయవంతంగా కొనసాగి ముగిసిన నేపథ్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, మాజీ కౌన్సిలర్లు, భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అన్నప్రసాదానికి రుచికరమైన భోజనాలు వడ్డించి ఇబ్బందులు పడకుండా ఏర్పాట్లు చేసిన మాజీ వార్డు కౌన్సిలర్ కోలాపూరి ధర్మరాజు కుటుంబ సభ్యులకు అండ్ బ్రదర్స్ కి పలువురు అభినందనలు తెలిపారు.



## సింగరేణి భూములకు ఎసరు పెడితే ఎలా?

- రైటర్ బస్తిలో కంపెనీ స్థలం ఆక్రమణపై గట్టి చర్యలు చేపట్టండి
- ఈ ప్రాంతంలో ప్రజల అవసరాల నిమిత్తం స్థలాన్ని ఉపయోగించాలి
- ఎక్కడైతే ఖాళీ స్థలాలు ఉన్నాయో వాటి చుట్టూ ఫెన్సింగ్ వేయాలి
- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** కొత్తగూడెం నియోజకవర్గం సింగరేణి కార్పోరేట్ పరిధిలో ఉన్న సింగరేణి కంపెనీ కాళీ స్థలాలు ఆక్రమణలకు గురికాకుండా యాజమాన్యం చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి, ఐ ఎఫ్ టు యు భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు కోరారు. ఇందుకు సంబంధించిన ప్రకటనను శనివారం ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ రైటర్ బస్తిలోని కిన్నెరసాని ఫిల్టర్ బెడ్ పంచ తత్వ పార్కు పక్కన ఉన్న దాదాపు 200 గజాల స్థలాన్ని ఒక కబ్జాదారుడు ఆక్రమించాడని ఆరోపించాడు. గతంలో కొంత సింగరేణి స్థలం ఆక్రమణకు గురి కావడం జరిగిందన్నారు. ఇది సరిపోదన్నట్లుగా ఉన్న కొంత స్థలాన్ని కబ్జా చేసినట్లుగా పేర్కొన్నారు. ఈ స్థలాన్ని ప్రజలకు అవసరాలు నిమిత్తం సింగరేణి యాజమాన్యం ఉపయోగించాలని కోరారు. అదేవిధంగా బర్లిపిట్, కూలి లైన్, బూడిద గడ్డ సింగరేణి మెయిన్ హాస్పిటల్ పరిసర ప్రాంతాల్లో కంపెనీ కాళీ స్థలాలు ఉన్నట్లుగా తెలిపారు. కొన్ని స్థలాలకు ఫెన్సింగ్ వేసినప్పటికీ మరికొన్నిటికి పెన్షన్ లేని కారణంగా ఆక్రమణకు గురవుతున్నాయని వివరించారు. వీటికి తక్షణమే సింగరేణి యాజమాన్యం ఫెన్సింగ్ చేసే విధంగా చర్యలు చేపట్టాలని నాయకులు గౌని నాగేశ్వరరావు కోరారు.

## మైన్స్‌లో మహిళా మణులు రాణించేందుకు చర్యలు

- ఇక ఉపరితల గనుల్లో మహిళా ఆపరేటర్లు
- మహిళా జనరల్ అసిస్టెంట్లు, బదిలీ వర్కర్లకు అవకాశం
- ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆపరేటర్లుగా ఎంపిక కోసం దరఖాస్తుల ఆహ్వానం
- సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు మైనింగ్ లో మహిళాసాధికారత దిశగా చర్యలు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** సింగరేణి సంస్థలో ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ గా లేదా బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న మహిళలకు సింగరేణి యాజమాన్యం ఓపెన్ కాస్ట్ గనుల్లో భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పని చేయడానికి ఎంపిక కోసం దరఖాస్తుల్ని ఆహ్వానిస్తోంది. మైనింగ్ రంగంలో మహిళల సాధికారత సమాన అవకాశాలు మానవ వనరుల సమర్థ వినియోగంలో భాగంగా సీఎండీ ఎన్.బలరామ్ ఆలోచనతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు శనివారం సింగరేణి యాజమాన్యం అన్ని గనులకు, డిపార్ట్మెంట్లకు సర్క్యులర్ విడుదల చేసింది. ఓపెన్ కాస్ట్ గనుల్లో మహిళలకు భారీ యంత్రాలపై ఆపరేటర్లుగా పనిచేసే అవకాశం ఇవ్వడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి. ప్రస్తుతం జనరల్ అసిస్టెంట్ లేదా బదిలీ వర్కర్ గా పనిచేస్తున్న 35 సంవత్సరాల లోపు వయసు ఉండి కనీసం ఏడవ తరగతి పాసైన మహిళా అభ్యర్థులు ఈ ఆపరేటర్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవచ్చు అని యాజమాన్యం పేర్కొంది. దరఖాస్తు చేసుకునే మహిళలు శారీరక సామర్థ్యం కలిగి ఉండాలని కనీసం ద్విచక్ర లేదా నాలుగు చక్రాల వాహన డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, ఆగస్టు 2024 కన్నా ముందు డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని కూడా యాజమాన్యం పేర్కొంది .పై అర్హతలు గల మహిళా ఉద్యోగులు ఇవ్వబడిన నమూనాలో అప్లికేషన్లు పూర్తి చేసి సంబంధిత గని మేనేజర్ లేదా శాఖాధిపతికి లేదా జనరల్ మేనేజర్ కు అందజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత జనరల్ మేనేజర్ సిపిపి నేతృత్వంలోని ఒక కమిటీ దరఖాస్తులను పరిశీలించి కనీస అర్హతలు గల అభ్యర్థులను ఎంపిక చేస్తారు. కమిటీ ఎంపిక చేసిన అభ్యర్థులు సిరిసిల్లలో గల తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ అండ్ స్కిల్స్ సంస్థ హెవీ గూడ్స్ వెహికల్, హెవీ మోటార్ వెహికల్ విభాగంలో శిక్షణ పొందాల్సి ఉంటుంది. శిక్షణ పూర్తి చేసుకున్న అనంతరం ఖాళీల లభ్యతను బట్టి నిర్వహించే ఎంపిక పరీక్షలో ఉత్తీర్ణులు అయిన వారిని ఈపీ ఆపరేటర్ ట్రైనీ కేటగిరి-5 డిసిగ్నేషన్ తో సంబంధిత ఏరియాలకు పంపించడం జరుగుతుంది. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా యాజమాన్యం కోరుతోంది.

## త్రివేణి పాఠశాలల ఉపాధ్యాయ ఆత్మీయ సమ్మేళనం

- పూర్వ విద్యార్థి సమీరా భరద్వాజ్ సందడి





**కొత్తగూడెం, సెప్టెంబర్ 13(మనం న్యూస్)** ఖమ్మం జోన్ త్రివేణి పాఠశాలల ఉపాధ్యాయులు, కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో సందడి చేశారు. ఈ కార్యక్రమం కేవలం ఒక సమావేశం కాదు, ఉపాధ్యాయులందరికీ కలిసి ఆనందించేందుకు, వారిలోని కళలను బయటపెట్టేందుకు ఒక వేదికగా నిలిచింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ సినీ గాయని, సోషల్ మీడియా సంచలనం, సమీరా భరద్వాజ్ తన గానంతో కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చారు. త్రివేణి పూర్వ విద్యార్థిని అయిన సమీరా పాటలకు ఉపాధ్యాయులంతా తమ కళలతో పోటీపడి, వేదికను మరింత రంగులమయం చేశారు. త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, త్రివేణిలో పనిచేసే ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులేనని, ఇదొక పెద్ద కుటుంబమని అన్నారు. వారంతా ఎల్లప్పుడూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్లు డాక్టర్ గొల్లపూడి జగదీష్, మాచవరపు కోటేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ మరియు ప్రిన్సిపల్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

- సింగరేణి జిఎం సెక్యూరిటీ చందా లక్ష్మినారాయణ
- విజయవంతంగా ముగిసిన శిక్షణ తరగతులు



**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** శిక్షణతో పనితీరు మెరుగుపడుతుందని సింగరేణి జిఎం సెక్యూరిటీ చందా లక్ష్మినారాయణ అన్నారు. వారం రోజుల పాటు ట్రైనింగ్ సెంటర్లో జరిగిన ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ సిబ్బంది 36వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా శిక్షణ తరగతులు శనివారంతో విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సింగరేణి జిఎం సెక్యూరిటీ చందా లక్ష్మినారాయణ పాల్గొని మాట్లాడుతూ ఎస్ అండ్ పిసి విభాగంలో ప్రతి సెక్యూరిటీ సిబ్బందికి ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌పై శిక్షణనివ్వడం జరుగుతుందని తద్వారా సెక్యూరిటీ సిబ్బంది పనితీరు గణనీయంగా మెరుగు పడిందని పేర్కొన్నారు. వారం రోజుల శిక్షణా కాలంలో ఫస్ట్ ఎయిడ్ ఫైర్ ఫైటింగ్‌లోని అన్ని అంశాలపై అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీచే బోధించడం జరిగిందని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలను ఏరియాలకు వెళ్లిన తర్వాత తోటి సెక్యూరిటీ సిబ్బందితో చర్చించి అవసరం వచ్చినప్పుడు ఫస్ట్ ఎయిడ్ చేయుటలో అగ్ని ప్రమాదాలను నివారించుటలో ముందుండాలని ఎస్ అండ్ పిసి విభాగాన్ని ప్రతిష్ఠను ఇనుమడింపజేసేలా విధులు నిర్వర్తించాలని శిక్షణా కాలంలో నేర్చుకున్న దాని ద్వారా మన నడవడిక విధులు నిర్వర్తించు విధానంలో మంచి మార్పు కనబడినపుడే ఆ శిక్షణ సఫలీకృతమవుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా మెరుగైన వృత్తి నైపుణ్యంతో క్రమశిక్షణతో నీతినిజాయితీతో అంకితభావంతో విధులు నిర్వహిస్తూ సింగరేణి ఆస్తులు పరిరక్షించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ట్రైనీలుగా ఎంపిక కాబడిన సామల రవి, కోటసాంబయ్యకు బహుమతులను అందజేశారు. 36 వ బ్యాచ్ ఫస్ట్ ఎయిడ్ అండ్ ఫైర్ ఫైటింగ్ శిక్షణా సిబ్బంది నిత్యావసరాలను శ్రీ జ్యోతి అనాథ వృద్ధుల శరణాలయ నిర్వాహకులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ట్రైనింగ్ ఇన్‌స్పెక్టర్ నారాయణ రెడ్డి, ట్రైనింగ్ అధికారి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటుపరం చేస్తే ప్రతిఘటన తప్పదు




- పనిభద్రత, కనీస వేతనాలకోసం సమిష్టిగా పోరాడుదాం
- వేతనపెంపు హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి
- మధ్యాహ్న భోజన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- ఉత్సాహంగా మిడ్డే మీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా 3వ మహాసభ




**కొత్తగూడెం, సెప్టెంబర్ 13(మనం న్యూస్ ) :** మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే ప్రతిఘటన ఉద్యమాలు తప్పవని ఏఐటీయూసీ అనుబంధ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా హెచ్చరించారు. యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 3వ మహాసభ సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో జరిగింది. మహాసభకు ముఖ్య అతిధులుగా హాజరైన నాయకులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించేందుకు ప్రారంభించిన మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగిస్తే లక్ష్యం నెరవేరదనే ఉద్దేశంతో గౌరవ సుప్రీం కోర్టు ప్రైవేటుకు నిరాకరిస్తూ గైడ్లైన్స్ విడుదల చేసిందని దీన్ని రాష్ట్ర ప్రభుత్వం కచ్చితంగా పాటించి సెంట్రలైజ్డ్ కిచెన్ విధాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న కార్మికులకు రూ.10వేల గౌరవ వేతనం ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని అమలుచేయకుండా కార్మికులను మోసం చేస్తోందని, వేతన పెంపు హామీని నిలబెట్టుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఈ పథకం లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు రూ.25లకు నిర్ణయించి విడుదల చేయాలని, సాధ్యంకాని పక్షంలో నిత్యావసరాలు, కోడిగుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పనిభద్రత కల్పించేందుకు గుర్తింపు కార్డులతోపాటు, తహసీల్దార్ల ద్వారా ప్రొసీడింగ్ అర్డార్లు ఇచ్చి డ్రస్ కోడ్ అమలు చేయాలని కోరారు. ఏ సంస్థలో లేని విధంగా ప్రభుత్వం ఏడాదికి 10 నెలల వేతనం మాత్రమే చెల్లించి చేతులు దులుపుకుంటోందని, ఏది సరైంది కాదని, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులను పరిగణలోకి తీసుకొని పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కంచర్ల జమలయ్య, నరాటి ప్రసాద్ మాట్లాడుతూ వంట కార్మికులను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా, టర్మినల్ బెనిఫిట్ అమలు చేయాలని కార్మికులు, కార్మిక సంఘాలు చేస్తున్న డిమాండ్ న్యాయమైందని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధన, పరిరక్షణకోసం నిలబడి పోరాడేది ఏఐటీయూసీనేనని, ఏఐటీయూసీ పక్షాన చేరి కార్మికోధమాలకు మరింత బలాన్ని అందించాలని పిలుపునిచ్చారు. మహాసభలో మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, వేర్పుల మల్లికార్జున్, నిమ్మటూరి రామకృష్ణ, సత్తెనపల్లి విజయలక్ష్మి, దాసుల పుష్పవతి, ఎన్ ప్రభావతి, పైడిపల్లి లక్ష్మి, షహీన్, మంగ, నర్సమ్మ, కాంతమ్మ పాల్గొన్నారు.






# సత్వర న్యాయ పరిష్కారానికి రాజీయే మార్గం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్
- జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలు ఏర్పాటు
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కక్షిదారులు
- జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 13(మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టులో 11 బెంచీలను ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు. ఈ సారి జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్య స్పందన లభించిందని తెలిపారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్ద ఎత్తున ముందుకు రావడం అభినంద నీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు. వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులకు ఆవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గం అని.. చిన్న తగాదాలను లోక్ అదాలత్ లో పరిష్కరించుకుని స్నేహ పూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు.రాజీ మార్గమే రాజమార్గమని కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర మంచినీటి సదుపాయమును ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు. ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్స్ కె. సాయి శ్రీ, బి.రవికుమార్, వినయ్



కుమార్, పి.పి పివిడి లక్ష్మి, గోపికృష్ణ,బాగం మాధవరావు, వి పురుషోత్తం రావు, నిరంజన్ రావు,సీనియర్,జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు,పోలీసు అధికారులు,కోర్టు సిబ్బంది,కక్షిదారులు పాల్గొన్నారు.



# గోపయ్య గారికి ఘన నివాళులు

– భద్రాద్రి జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు

**జూలూరుపాడు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** భద్రాద్రి జిల్లా ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ దుద్దుకూరి రామారావు తండ్రి గోపయ్య ఇటీవల మృతిచెందగా జూలూరుపాడు లోని వారి గృహానికి గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు వెళ్లి పరామర్శించారు. తొలుత గోపయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు. రైతు కుటుంబ నేపథ్యం కలిగిన గోపయ్య రైతులతో పాటు జూలురుపాడు ప్రజలకు సుపరిచితులుగా పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. చైర్మన్ వెంట.. శివ వర్ధిని ఆగ్రో ఏజెన్సీస్ అధినేత పసుపులేటి శివకృష్ణ, సాదం నరసింహారావు, బుక్య రవి, గోపి, యువజన కాంగ్రెస్ నాయకులు గూగులోత్ ప్రవీణ్ కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ఆధ్వర్యంలో లాన్ టెన్నిస్ డిపార్ట్మెంటల్ పోటీలు

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలో డబల్యూపిఎస్ అండ్ జిఎ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం లాన్ టెన్నిస్ డెపార్ట్మెంటల్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా డివైపిఎం జి.హరీష్ పాల్గొని ప్రసంగించారు. క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని సూచించారు. రీజనల్ లెవెల్ కంపెనీ లెవెల్ కోల్ ఇండియాలో క్రీడాకారులు పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం జి.హరీష్ తో పాటు ఎఐటియూసి ప్రతినిధి సముద్రాల సుధాకర్, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, స్పోర్ట్స్ కో– ఆర్డినేటర్ భూక్యా భీముడు, జనరల్ కాప్టెన్ బి.వెంకటేశ్వర్లు, క్రీడాకారులు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీ అధ్యక్షునిగా కేసూలాల్

## – కార్యదర్శిగా సిద్ధి ప్రశాంత్



**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** కేటీపీఎస్ క్రెడిట్ సొసైటీ ఫలితాలు ప్రకటించి 30 గంటల పైచిలుకు సమయం గడిచింది. 13 డైరెక్టర్లకు గానూ ఏ కార్మిక సంఘానికి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. శుక్ర, శని రెండు రోజులపాటు కార్మిక సంఘాలు అంతర్గత చర్చల్లో నిమగ్నమైనప్పటికీ.. కమిటీ ప్రక్రియ కాలయాపనకే పరిమితమైంది. ఎట్టకేలకు ఓటింగ్ ప్రక్రియతో పాలక మండలిని ఖరారు చేసినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు.

**పాలక మండలి ఇదే..!**

శనివారం సాయంత్రానికి పాలకమండలిని ఎన్నికల అధికారులు ప్రకటించారు. పాలకమండలి అధ్యక్షునిగా నునావత్ కేసులాల్ ఎంపికయ్యారు. ఎన్నిక పద్ధతిన 13 మంది డైరెక్టర్లు పాలకమండలిని ఏర్పాటు చేసినట్లు సహకార సొసైటీ ఎన్నికల



అధికారి గంగాధర్ తెలిపారు. కేసులాల్, దానం నరసింహారావుల మధ్య అధ్యక్ష పీఠంపై పోరు నడిచింది. 13 మంది డైరెక్టర్లలో 9 మంది కేసులాల్ కు ఓటు వేయగా, దానం నరసింహారావు 4 ఓట్లతో సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. దీంతో ఐదు ఓట్ల మెజార్టీతో కేసులాల్ గెలిచినట్లు ఎన్నికల యంత్రాంగం ప్రకటించింది. ప్రధాన కార్యదర్శి సిద్ది ప్రశాంత్ 10/13, ఉపాధ్యక్షులు వల్ల మల్ల ప్రకాష్ 9/13, కోశాధికారి రఘు కృష్ణకు 8/13 ఓట్లు వచ్చాయి. పాలకమండలి నియామకం కావడంతో సుదీర్ఘ గందరగోళానికి తెరపడ్డట్టయింది. డైరెక్టర్లు సిద్ధల హుస్సేన్, బుద్దార్థి మహేందర్, తోట అనిల్, రావు స్పందన, దాసరి వీరమని, డోలి శ్రీనివాసరావు, కోన నాగేశ్వరరావు పాలకమండలి ఎంపిక ప్రక్రియలో పాల్గొన్నారు.

# సొంతింటి పథకం అమలు చేయాల్సిందే

## – సిఐటియు కొత్తగూడెం బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్

**కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** సిఐటియు ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన బ్యాలెట్ ఓటింగ్ లో కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ కార్మికులు సొంతింటి పథకం అమలు చేయాలని కోరుకుంటున్నారని సింగరేణి కాంగ్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కొన్ని కార్మిక సంఘాలు యాజమాన్యంపైన ఒత్తిడి తీసుకొచ్చి సిఐటియు బ్యాలెట్ ఓటింగ్ కు ఆటంకాలు కల్పించుటకు అనేక కుట్రలు కుతంత్రాలు చేసినట్లుగా పేర్కొన్నారు. కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ప్రాంగణంలో శనివారం బ్యాలెట్ బాక్స్ లో ఉన్న ఓట్లు లెక్కించి చూడగా కొత్తగూడెంలో ఏరియా, కార్పొరేట్ కు సంబంధించి 2575 పోలు కాగా దానిలో 2561 సొంతిల్లు కావాలని కోరుకున్నారని తెలిపారు. 11 ఓట్లు క్వార్టర్ కావాలని 3 ఓట్లు చల్లనివిగా ఉన్నాయన్నారు. ఓటింగ్ లో వాతావరణ ప్రభావం వర్షాన్ని లెక్కచేయకుండా యజమాన్యం నిర్బంధాలను ఇతర కార్మిక సంఘాల తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టి సిఐటియు నిర్వహించిన ఓటింగ్లో మెజార్టీ కార్మికులు సొంతిల్లు పైన ఓటు వేశారని తెలిపారు. ఈ దిశగా యాజమాన్యం మరొకసారి ఆలోచించి ప్రణాళిక తయారు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించి మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇప్పటికైనా కార్మిక సంఘాలు తప్పుడు ప్రచారాలు మాని కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించి సొంతిల్లు అమలు పోరాటంలో కలిసి రావాలని కోరారు. కార్మికుల అభిప్రాయం మేరకు సింగరేణి కాలనీస్ ఎంప్లాయిస్



యూనియన్ సిఐటియు సొంతిల్లు అమలు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అవసరమైతే అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేసేందుకైనా సిద్ధమని సింగరేణి యాజమాన్యం కార్మికుల అభిప్రాయాన్ని గౌరవించాలని 400 కోట్లతో నిర్మించే క్వార్టర్లు నిర్మాణం ఒక క్వార్టర్ 44 లక్షల రూపాయలు అవుతుందని ఇందులో మాల్ ప్రాక్టీస్కు అవకాశం ఉందని మా లెక్కల ప్రకారం 22 లక్షల కంటే ఎక్కువ కాదని తక్షణమే సింగరేణి యాజమాన్యం విజిలెన్స్ విచారణ చేపట్టాలని కోరారు. కార్మికుల అభిప్రాయం మేరకు సొంతిల్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటింగ్ పాల్గొన్న కార్మికులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి అధ్యక్షులు జి.రాజారావు, వై.వెంకటేశ్వరరావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, గడల నరసింహారావు, నిమ్మగడ్డ లక్ష్మణ రావు, వికె ఓసి పిట్ కార్యదర్శి ఎలగొండ శ్రీరామమూర్తి, జేవిఆర్ ఓసి పిట్ కార్యదర్శి కార్తిక్, అసిస్టెంట్ కార్యదర్శి సంపత్, సత్తీష్, మహ్మద్ అలీ, వై.ఆనంద్, సామర్ల నర్సయ్య, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అనాథల కోసం “అన్నం ఫౌండేషన్”



**చుంచుపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** అన్నం ఫౌండేషన్ జిల్లాలో మానసిక, మతిస్థిమితం లేక రోడ్లపై తిరిగాడే అనాథలందరినీ మెంటల్ ఆసుపత్రిలో చేర్పిస్తుంది. ఈ నేపథ్యంలో అన్నం ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం భద్రాద్రి జిల్లాలో అనాథలైన మతిస్థిమితం లేకుండా కొత్తగూడెంలో గత నాలుగు నెలల నుంచి బట్టలు లేకుండా తిరుగుతున్న వ్యక్తిని స్థానిక సోషల్ వర్కర్స్ గుర్తించి అన్న ఫౌండేషన్ సొసైటీ కి చెప్పడం జరిగింది. అన్నం ఫౌండేషన్ వారు కొత్తగూడెం వచ్చి మతిస్థిమితం లేని వ్యక్తిని మెంటల్ ఆసుపత్రిలో చేర్పిస్తామని ఆ సంస్థ అధినేత అన్నం శ్రీనివాసరావు తెలిపారు. వారికి చేయూతనివ్వడానికి అన్నం ఫౌండేషన్ చేస్తున్న కృషికి తమ సహకారాన్ని స్థానికులు అందించారు. రోడ్డు వెంబడి తిరిగే మతిస్థిమితం లేని అనాథలందరినీ ఇంకా ఎంతమంది ఉన్నా గుర్తించి వారిని అన్నం ఫౌండేషన్ వారి ఆంబులెన్స్లో తీసుకెళ్లి హైదరాబాద్ లో ప్రభుత్వ మెంటల్ ఆస్పత్రిలో చేర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీసు అధికారులు వారిని పేషంట్లను రోగులను గుర్తించడానికి, వారిని అంబులెన్స్లో ఎక్కించడానికి ఎంతో సహాయ సహకారాలను అందించారు. అనాథ మతిస్థిమితం లేని వారు తారసపడితే ఆ విషయాన్ని అన్నం ఫౌండేషన్ సొసైటీ వారికి తెలియజేస్తే వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడానికి తగు చర్యలు తీసుకుంటామని ఆ సంస్థ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ వారికి సహకరించిన వారిలో నిర్భయ ఆర్గనైజేషన్ మరియు అడ్వకేట్ మల్లెల ఉషారాణి , సోను సూద్ (ట్రైలర్) సత్తార్, అపర్ణ,భూపతి ఆసన్న, నరసింహ,సతీష్,రవీందర్, పురుషోత్తం, కొండా ప్రసాద్, గజ్జల నాగేశ్వరావు మొదలు వారు అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు కి శాలువాతో చిరు సన్మానం చేశారు.

# వజ్జా బాబు కుటుంబానికి బారాస చేయూత : కాంపెల్లి కనకేష్ పటేల్



**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మండల పరిది రేగులగూడెం గ్రామానికి చెందిన వజ్జా బాబు గత మూడు రోజుల క్రితం గుండెపోటుతో మరణించిన సంగతి విధితమే. విషయం తెలిసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ శనివారం రేగులగూడెం గ్రామానికి వెళ్లి వజ్జా బాబు భార్య వెంకటలక్ష్మి, కుమార్తె ఝాన్సీ, కుమారుడు రోహిత్ మరియు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యం చెప్పి దశదిన కర్మలకు గానూ 50 కేజీల బియ్యాన్ని అందించారు. ఈ సందర్భంగా కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ.. వజ్జా బాబు మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. పాత ఉమ్మడి ఉల్వనూరు పంచాయతీలో బిఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవాడని తెలిపారు. పాల్వంచ మండలం బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేసేవాడని, అటువంటి వ్యక్తి మరణించడం పట్ల తీవ్ర దిగ్బ్రాంతికి గురయ్యానని చెప్పారు. బాబు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో పాల్వంచ బిఆర్ఎస్ నాయకులు సంగ్లోత్ రంజిత్, పోసారపు అరుణ్, తోట లోహిత్ సాయి, కూరెళ్ళ మురళీమోహన్, కొమ్మాలపాటి నిఖిల్, గజ్జల రితిక్, రేగులగూడెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రమేష్, వజ్జా రామకృష్ణ, వజ్జా లక్ష్మయ్య, ఈసం రాంబాబు, వజ్జా నరసయ్య వజ్జా చిట్టిబాబు పాల్గొన్నారు.




# మొహిందర్ సింగ్ గిల్జియాన్ ను సన్మానించిన కొత్వాల

**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియాన్ ను రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. మండల పరిధి సీతానగర్ కాలనీలోని శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి పాల్వంచకు వచ్చిన మొహిందర్ సింగ్ ను కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, పాల్గొన్నారు.

# కిన్నెరసాని కి జలకళ

## – 405.60 అడుగులకు చేరిన రిజర్వాయర్ నీటిమట్టం

## – ఇన్ ఫ్లో 14వేల క్యూసెక్కులు

## – 3 గేట్లు ఎత్తి, 15వేల క్యూసెక్కుల నీటి విడుదల



**పాల్వంచ, సెప్టెంబర్ 12(మనం న్యూస్):** కిన్నెరసాని జలపాతం వరద నీటితో నిండి కుండను తలపిస్తోంది. రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా.. శనివారం నీటిమట్టం 405.60 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల నుండి పెద్ద మొత్తంలో వరద నీరు జలపాతానికి చేరుతోంది. ఇన్ ఫ్లో 14వేల క్యూసెక్కులు. వరద నీటిని ( ఇన్ ఫ్లో) దృష్టిలో పెట్టుకొని ఇంజనీర్లు డ్యామ్ పరిరక్షణ రీత్యా నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేస్తున్నారు. శనివారం రాత్రి 3 గేట్ లు ఎత్తి, 15వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేయనున్నట్లు కేటీపీఎస్ ఇంజనీర్లు తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

మనం



# పాల్వంచ

పాల్వంచ మున్సిపాలిటీ - పాల్వంచ మండలం



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి

**– రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ అభ్యర్థులను గెలిపించి, సత్తా చాటాలని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం లో శనివారం పాల్వంచ మండలానికి చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ.. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదని, కార్యకర్తలు గ్రామగ్రామాన వాటిని ప్రజలకు వివరించాలన్నారు. వెనుకబడిన తరగతులకు 42 శాతం రిజర్వేషన్ ను ప్రభుత్వం ప్రకటించిందనీ, దాని అమలుకు చిత్త శుద్ధితో ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ లతోపాటు ఎన్నికలు జరగనున్న స్థానిక సంస్థలకు పార్టీ అభ్యర్థులను గెలిపించేలా కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలనీ కొత్వాల పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, డైరెక్టర్లు చౌగాని పాపారావు, భూక్యా గిరి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు వాసం మంగయ్య, కీసర రామమూర్తి, డిష్ నాగేశ్వరరావు, భూక్యా ప్రసాద్, బరిపటి ఆనంద్, వజ్జా నరేష్, లక్కీవ్ట్ నరసింహ, వేములపల్లి వీరస్వామి, వజ్జా నాగేశ్వరరావు, అజ్మీరా హుస్సేన్, డప్పు రాము, షేక్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## డైలీ వేజ్ వర్కర్ల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**– బీఆర్ఎస్వి నాయకులు బత్తుల మధుచంద్**

**– పర్మినెంట్ / టైం స్కేల్ వెంటనే ప్రకటించాలి : దుర్గ ప్రసాద్**

**– 64 జీవోని తక్షణమే నిలిపివేయాలి**



**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతి గృహాల్లో పనిచేస్తున్న డైలీ వెజ్, కాంటినింజెంట్ వర్కర్ల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం రెండో రోజుకు చేరుకుంది. సమ్మెకు బీఆర్ఎస్వి, విద్యార్థి విభాగం కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల మధు చంద్, పట్టణ అధ్యక్షులు జూపెల్లి దుర్గాప్రసాద్ సంఘీభావం తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గిరిజన పోస్ట్ మెట్రిక్ వసతీ గృహాల్లో పనిచేస్తున్న డైలీ వేజ్, కాంటినింజెంట్ వర్కర్ల సమస్యల పరిష్కారం తక్షణమే పరిష్కరించాలి. పర్మినెంట్ / టైం స్కేల్ చేయాలని, 64 జీవోని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు జిల్లా కలెక్టర్ గెజిట్ ప్రకారం జీతాలు చెల్లించాలని తెలిపారు. మరణించిన వారి స్థానంలో కుటుంబ సభ్యులకు పని కల్పించాలని పేర్కొన్నారు. పూర్తి కాలం పని చేస్తున్న వారందరికి పూర్తి వేతనాలు ఇవ్వాలని అన్నారు. తక్షణమే ఈ సమస్యలన్నీ ప్రభుత్వం పరిష్కరించకపోతే బారాస వర్కర్లకు అండగా ఉంటుందని, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, ఇర్ఫాన్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది 'ఎర్రజెండా'నే

- నిజాం ప్రభుత్వాన్ని కూల్చిన ఘనత కమ్యూనిస్టులదే
- సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదు
- సాయుధ పోరాట చరిత్ర దేశానికి దిక్సూచి
- సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా
- సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా సాయుధపోరాట వారోత్సవ వేడుకలు



**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మట్టిమనుషులను పోరాట యోధులుగా మార్చింది కమ్యూనిస్టుల, ఎర్రజెండానేనని, కమ్యూనిస్టులతో మమేకమై నాటి మట్టిమనుషులు సాగించిన విరోచిన పోరాట ఫలితమే నేటి ప్రజాస్వామ్య తెలంగాణ రాష్ట్రమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సెప్టెంబర్ 11నుండి 17వరకు సీపీఐ ఆధ్వర్యంలో జరుగుతున తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు సందర్భంగా శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ నుండి పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. అమర జీవులు వృషారావు, నాదెండ్ల రామకోటయ్య, ఉప్పుశెట్టి ఖాదర్ బాబు స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పాత ఆర్డిఓ కార్యాలయ రోడ్ లో ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాయకులు నల్లమల్ల గురుప్రసాద్ చిత్రపటానికి, సీపీఐ మాజీ రాష్ట్ర సహాయ కార్యదర్శి సిద్ధి వెంకటేశ్వర్లు విగ్రహానికి నివాళు లు అర్పించి, సీపీఐ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ.. తెలంగాణలో జరిగిన సాయుధ పోరాటం నేటికీ ప్రజలకు స్ఫూర్తినిస్తోందని, దున్నేవాడికే భూమి నినాదం దేశవ్యాప్తం చేసిందని కొనియాడారు. మహత్తరమైన, త్యాగపూరితమైన సాయుధ పోరాటాన్ని మతపోరాటంగా చిత్రీకరిస్తూ నేటి ఆర్ఎస్ఎస్ వారసులుగా ఉన్న బీజెపీ లబ్దిపొందే కుట్ర చేస్తోందని విమర్శించారు. తెలంగాణ విలీనంకోసం జరిగిన నాటి సాయుధ పోరాటం నుంచి స్వరాష్ట్రంకోసం జరిగిన తొలిదశ, మలిదశ విరోచిత పోరాటంలో విజయాలు సాధించిన తెలంగాణ గడ్డపై మతోన్మాదుల అటలు సాగవన్నారు. తెలంగాణ ప్రజాస్వామిక స్వేచ్ఛను పొందడంకోసం ఆనాటి యావత్ సమాజం కమ్యూనిస్టు యోధులు రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మగ్దూం మోహియుద్దీన్, బొమ్మగాని ధర్మభిక్షం, చాకలి ఐలమ్మ వంటి వారి నేతృత్వంలో ఉద్యమించిన తీరు ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు. తెలంగాణ విముక్తి పోరాటం ప్రపంచ ప్రజా ఉద్యమాలకు ఆదర్శమన్నారు. రజాకారుల రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజలను రక్షించేందుకు వందల ఏండ్ల చరిత్ర ఉన్న నిజాం రాజును గద్దె దింపిందని, నిజాం స్వాదీనంలో ఉన్న తెలంగాణా భూ భాగాన్ని భారతదేశంలో అంతర్భాగం చేసింది కమ్యూనిస్టుల ఉద్యమేనన్నారు. ఆ మహత్తర పోరాటంలో 4500మంది యువ కమ్యూనిస్టులు ప్రాణాలు కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితంగానే పది వేల గ్రామాలను విముక్తి లభించిందని అన్నారు. పది లక్షల ఎకరాల భూమి పేదలకు పంపిణీ చేశారని, ఇంత పెద్ద మొత్తంలో భూమిని పంచిన చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదని, నాడు రైతాంగి పోరాటంలో పంచిన భూముల్లో నేటి పాలకులు మూడో వంతు కూడా పంచలేదని విమర్శించారు. నాటి సాయుధపోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ఇసుక రేణువంత పాత్ర కూడా బిజెపికి లేదని, ఈ పోరాటాన్ని తామే చేసినట్లుగా చెప్పుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. అప్పటి ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీల నాయత్వంలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుండి విముక్తి కోసం, దోరలు, దేశ్ ముక్కుల పెత్తనం అంతంకోసం, ప్రజాస్వామ్య ప్రభుత్వం కోసం సాగిన పోరాటం నేటితరానికి ఆదర్శమన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావు, వీ పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకట్రావు, వరక అజిత్, చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు కొంగర అప్పారావు, జర్పుల మోహన్, ఉప్పుశెట్టి రాకేష్, గుండాల సుజన్, సత్యనారాయణ, ఎస్.కె కాసిం, ఎస్కే కరీం, బాదావత్ శ్రీను, జర్పుల బాలకృష్ణ, కిషన్, రామకృష్ణ, కమటం ఈశ్వరమ్మ, వడ్లకొండ మేరమ్మ, వగ్గేల పద్మ, రాజేష్, శ్రీను, లాల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మొహిందర్ సింగ్ గిల్జియాన్‌ను సన్మానించిన కొత్వాల



**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ (అమెరికా) అధ్యక్షులు మొహిందర్ సింగ్ గిల్జియాన్ ను రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. మండల పరిధి సీతానగర్ కాలనీలోని శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి పాల్వంచకు వచ్చిన మొహిందర్ సింగ్ ను కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తోపాటు పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, కాపర్తి వెంకటాచారి, తదితరులు పాల్గొన్నారు.

## డైరెక్టర్లకు శుభాకాంక్షలు : 1104 జెన్కో రాష్ట్ర కార్యదర్శి



**పాల్వంచ, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** కేటీపీఎస్, బీటీపీఎస్, వై టి పి ఎస్ ఉద్యోగుల సహకార సంఘం ఎన్నికల్లో వివిధ కేటగిరీల నుండి గెలుపొందిన అభ్యర్థులందరికీ 1104 యూనియన్ జెన్కో విభాగం నుండి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జెన్కో రాష్ట్ర కార్యదర్శి వాతాడి దుర్గా అశోక్ శనివారం పత్రికా ముఖంగా పలు సూచనలు చేశారు. డైరెక్టర్లుగా గెలుపొందాలని ఆకాంక్షతో ఎవరి పద్ధతులలో వారు ఓటర్లను ప్రసన్నం చేసుకుని విజయంతో ఆకాంక్షలకు చేరువయ్యారు. ఈ ఎన్నికలలో ఓటర్లు ఎటువంటి ప్రలోభాలకి లోనైనప్పటికీ, క్రెడిట్ సొసైటీ సుభిక్షంగా ఉండాలనేది సహకార సంఘ సభ్యుల అందరి ఆకాంక్ష. క్రెడిట్ సొసైటీ గౌరవ మర్యాదలు పెంచే విధంగా రెట్టింపు బాధ్యతతో ముందుకు సాగాలని ఆశించారు. ఎన్నికలలో 1104 సంఘం తరఫున డైరెక్టర్లుగా పోటీ చేసిన అభ్యర్థులకు, విన్నపాన్ని మన్నించి ఓట్లు వేసిన క్రెడిట్ సొసైటీ సభ్యులకు, సహకరించిన నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఏర్పాటు కాబోతున్న క్రెడిట్ సొసైటీ పాలకవర్గం పారదర్శకతతో ఉద్యోగులందరికీ మెరుగైన సేవలు అందిస్తూ.. ఉద్యోగులు మన్ననలు పొందాలని కోరారు. కష్టపడి సంపాదించుకున్న లక్షలాది రూపాయలను అత్యంత నమ్మకంతో క్రెడిట్ సొసైటీలలో ఫిక్స్ చేసిన ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల నమ్మకాలను వమ్ము చేయకుండా డైరెక్టర్లు రెట్టింపు పనితో పని చేయాలని కోరారు. భద్రతకు మారుపేరుగా ఉన్న సొసైటీ పై నమ్మకం పెరిగే విధంగా పాలన సాగిస్తూ..లాభాలలో వాటాలను నిబంధనల కనుగుణంగా పెంచేందుకు కృషి చేయాలి అన్నారు. కో ఆపరేటివ్ స్టోర్స్ పరిస్థితి సొసైటీకి రానీయకుండా అత్యంత పారదర్శకతతో విజయవంతంగా ముందుకు సాగాలని దుర్గా అశోక్ ఆశించారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.




# అశ్వారావుపేట

అశ్వారావుపేట - దమ్మపేట - అన్నపురెడ్డిపల్లి - చంద్రుగొండ - ములకలపల్లి

## సిపిఐ ఆధ్వర్యంలో కార్మికులకు హెల్త్ క్యాంపెయిన్

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** అశ్వారావుపేట కేంద్రంలోని సయ్యద్ మియాజాని భవన్ ( సిపిఐ ఆఫీసు) లో సిపిఐ,భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ,ఇతర నిర్మాణ,ఇతర కార్మికులకు హెల్త్ చెకప్ క్యాంపెయిన్ నిర్వహించడం జరిగింది. ఉదయం 7.00 గంటల నుండి మొదలుకొని మధ్యాహ్నం 1.00 గంటల వరకు కార్మికులకు హెల్త్ చెకప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్మికుల హెల్త్ కార్డులను ఈ హెల్త్ క్యాంపెయిన్ లో రెన్యువల్ చేయడం జరిగింది. కార్మికుల ఆరోగ్య సమస్యలను సిఎస్సి హెల్త్ క్యాంప్ వైద్య ప్రతినిధుల బృందం అడిగి తెలుసుకుని,వారికి ఆరోగ్య సలహాలు ఇవ్వడం జరిగింది. వివిధ రంగాల కార్మికులు అధిక సంఖ్యలో ఉత్సాహంతో ఈ హెల్త్ క్యాంపెయిన్ లో పాల్గొనడం జరిగింది. లేబర్ హెల్త్ కార్డులు లేని భవన నిర్మాణ కార్మికులు, ఇతర రంగాలలోని శ్రామిక కార్మికులు హెల్త్ కార్డులను తీసుకోవలసిందిగా, వాటి వల్ల కలిగే ఉపయోగాలను కార్మిక వర్గానికి ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని సిపిఐ అశ్వారావుపేట పట్టణ సమితి



ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం,సిపిఐ జిల్లా నాయకులు గన్నిన.రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, మహిళ సంగం నాయకులు ఎస్.కె రిజ్వాన, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్య కుమారి, ఏఐటియుసి నాయకులు ఎస్.కె సైదా, పి.చెన్నారావు, సిఎస్సి హెల్త్ క్యాంపెయిన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా పథకాన్ని హర్షిస్తున్నాం

**– సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గం కార్యదర్శి సయ్యద్ సలీం**

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** కార్మికులకు 10 లక్షల ప్రమాద బీమా కల్పించిన సందర్భంగా ఏఐటీయూసీ అనుబంధ – ప్రైవేట్ ఎలక్ట్రీషియన్స్ అశ్వారావుపేట యూనియన్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మాత్యులు గడ్డం. వివేక వెంకటస్వామి, అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రాష్ట్ర అధ్యక్షులు జడల అంజయ్య ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేయడం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు సయ్యద్ సలీం మాట్లాడుతూ : కార్మికులకు పదిలక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కల్పించడం హర్షించదగిన విషయం అని. కార్మిక వర్గం లో పేద బడుగు బలహీన వర్గానికి చెందిన లక్షల మంది ఉన్నారని, వారికి బీమా సదుపాయం కల్పించడం స్వాగతిస్తున్నామని, కమ్యూనిస్టులు,కార్మిక సంఘాల



పోరాట ఫలితమే కార్మికుల హక్కుల సాధనకు తార్కాణం అని ,భవిష్యత్తులో కార్మికులకు ఎటువంటి సమస్యలు వచ్చినా సిపిఐ పార్టీ అండగా నిలబడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్ , ఏఐటియుసి–అశ్వారావుపేట ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ ఎస్.కె షాహిద్,వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె అసేన్,సెక్రటరీ టీ రామారావు, ఐ జై బాబు, ఏ.బలరాం,ప్రైవేట్ ఎలక్ట్రిషన్ యూనియన్ సభ్యులు, సిపిఐ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె విరమణకు ప్రభుత్వం చొరవ చూపాలి

**– సి.ఐ.టి.యు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్**

**అశ్వారావుపేట, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న దినసరి కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, కార్మిక సంఘాల జేఏసీని చర్చలకు పిలిచి సమ్మె విరమణకు ప్రభుత్వ అధికారులు చొరవ చూపాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ కోరారు. శనివారం అనంతారం ఆశ్రమ పాఠశాల ఎదుట దినసరి కార్మికుల సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలిపారు. సమ్మె రెండవ రోజు దినసరి కార్మికులు చెవిలో పువ్వు చేతిలో చిప్ప తో తమ నిరసన తెలియజేశారు. అనంతరం అర్జున్ మాట్లాడుతూ హాస్టల్ ఆశ్రమ పాఠశాలలో దినసరి కార్మికులుగా పనిచేస్తూ వారి సమస్యల పరిష్కారానికి దశలవారీగా అనేక ఆందోళనలు పోరాటాలు ఫలితంగానే నేడు 26 వేల రూపాయలు పొందుతున్నారని అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కార్మిక కష్టజీవులు




సమస్యలు పరిష్కరిస్తామని ధర్నాలు చేసే పని ఉండదని ఎన్నికల వాగ్దానాల్లో చెప్పి ఇప్పుడు కార్మికుల వేతనాలు పెంచకపోక సగం పైగా తగ్గించడమేనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం విధానమని ప్రశ్నించారు. కార్మికుల అసంతృప్తి పెరగకముందే కార్మిక నాయకులను చర్చలకు పిలిచి పాత వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బత్తుల శ్రీను, వెంకటేష్, లక్ష్మీ ,మంగ, సీత తదితరులు పాల్గొన్నారు.

## అహలే సున్నత్ జమాత్ ఆధ్వర్యంలో అన్నదానం

**కొత్తగూడెం టౌన్ సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక రైల్వే స్టేషన్ ఆవరణలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఏ.యస్.జే. ఛైర్మన్ యం.ఏ.రజాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రటరీ మెతుకూరి ధర్మారావు పిసిసి సభ్యులు జెబి.శౌరి అన్నదాన కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తు సర్వ మానవాళికి శాంతి సందేశం అందించిన మహమ్మద్ ప్రవక్త బాటలో అందరు నడిచి ప్రపంచ శాంతి వర్ధిల్లాలేలా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్



కమిటీ ఛైర్మన్ యంఏ. రజాక్, జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, షేక్ యఖుబ్ ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హుస్సేన్ ఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ యూసఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, అధికార ప్రతినిధి అడ్వకేట్ మహమ్మద్ సాదిక్ పాషా, సెక్రటరీ జనరల్స్ మహబూబ్ ఖాద్రీ, అలీం ఉద్దీన్, రైల్వే ఇస్మాయిల్, జిల్లా కమిటీ సభ్యులు మదీన అక్తర్, షేక్ నయీమ్ ఛీస్తీ, అస్లాం, ఏ.డ్యు.యస్. అధ్యక్షుడు అమీర్ ఖాద్రీ, కాంగ్రెస్, సిపిఐ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం రైతు వేదిక వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలంటూ విజ్ఞప్తి

**దమ్మపేట, సెప్టెంబర్ 13(మనం న్యూస్) :** దమ్మపేట మండల, కేంద్రం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గుడి నుండి మల్లారం రైతు వేదిక వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,ని కోరుతున్నారు.కోర్టు, డబుల్ బెడ్రూం ఇళ్లు,పామాయిల్ ఫ్యాక్టరీ,ఈ మార్గంలో ఉండటంతో అక్కడ కూడా సెంట్రల్ లైటింగ్ అవసరం ఉందని ప్రజలు



అభిప్రాయపడుతున్నారు. పామాయిల్ ట్రాక్టర్లు,ఆయిల్ ట్యాంకర్లు,భారీ వాహనదారులు, మల్లారం రోడ్ నుండి తిరుగుతున్నాయి స్థానికుల భద్రత కోసం.సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని.ఆ ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే ఆదినారాయణ,కు విన్నవిస్తున్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే జారే

**దమ్మపేట, సెప్టెంబర్ 13(మనం న్యూస్)** అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ,గండుగులపల్లి, క్యాంపు కార్యాలయంలో దమ్మపేట మండల,పరిధిలో ని సీఎం రిలీఫ్ ఫండ్,చెక్కులు.లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఆదినారాయణ,చేతులు మీదుగా లబ్ధిదారులకు



అందించడం జరిగింది.చెక్కులు పంపిణీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఇందిరమ్మ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు కార్యకర్తలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఏఎంసీ చైర్మన్ వాసం లక్ష్మి,చిన్నశెట్టి యుగంధర్,ముళ్ళపూడి వెంకటేశ్వరావు,వాసం శ్రీను,కాసాని ప్రసాద్, దొడ్డ భాస్కరరావు, జూపల్లి ఉపేంద్ర బాబు, బొల్లి కొండ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ ట్రైనింగ్ వర్క్ షాప్

**దమ్మపేట సెప్టెంబర్ 13(మనం న్యూస్):** దమ్మపేట, అశ్వారావుపేట, లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం, ఆదివారం సెప్టెంబర్13.14 రెండు రోజులు టీచర్స్ ట్రైనింగ్ వర్క్ షాప్ కండక్ట్ చేయడం జరుగుతుంది ఈ ట్రైనింగ్ కార్యక్రమం స్థానిక దమ్మపేట బోటనీ బాలాజీ స్కూల్ నందు ట్రైనింగ్



ప్రోగ్రామ్ జరుగుతుంది ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ స్పెషల్ ట్రైనింగ్ ప్రోగ్రామర్ లయన్ కొండపల్లి రేణుక,పర్యవేక్షణలో అశ్వారావుపేట దమ్మపేట టీచర్సకి వర్క్ షాప్ కండక్ట్ చేసి విద్యార్థులకు ఎలాంటి మెలకువలు ఇవ్వాలి వారిని ఏ విధంగా ప్రోత్సహించాలి ప్రస్తుతం సమాజంలో ఉన్నటువంటి దుష్ప్రభావాలు అలవాట్లు మరియు సెల్ఫోన్ ప్రభావం పై చక్కటి వర్క్ షాప్ కండక్ట్ చేసినారు ఈ కార్యక్రమానికి లయన్స్ అశ్వరావుపేట అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు మరియు దమ్మపేట లయన్ అంకత మహేశ్వరరావు,లయన్ రాచూరి వేణు, లైన్ కోటగిరి మోహన్ రావు,బలమూరి సూర్యారావు,సీనియర్ లైన్ మెంబర్స్ కొఠారి చలపతి రావు, మరియు విశిష్ట అతిథి అమృతవల్లి కోటేశ్వరరావు, పాల్గొనడం జరిగింది టీచర్స్ కి చక్కటి సందేశాలు మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో సుమారు వందమంది ఉపాధ్యాయ ఉపాధ్యాయురాలు టీచర్స్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ నుండి అవగాహన ట్రైనింగ్ బుక్స్ మరియు నోట్ బుక్స్ పెన్నులు ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి సహకరించినటు వంటి స్కూల్ యాజమాన్యానికి లైన్స్ క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మనం
మనం కోసం అక్షర యజ్ఞం



# భద్రాచలం

భద్రాచలం - దుమ్ముగూడెం - చర్ల

## బిజెపి కార్యకర్తలు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**భద్రాచలం, సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** భద్రాచలంలో బీజేపీ మండల కార్యాశాల సమావేశం భద్రాచలం పట్టణంలో బీజేపీ మండల కార్యాశాల సమావేశం మండల అధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పున్నేం బిక్షపతి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఆయన వివరించిన రాబోయే కార్యక్రమాలు:ఈ నెల17 జిల్లా అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో రక్తదాన శిబిరాలు, 18 ఆత్మనిర్భర్ భారత్ వికసిత్ భారత్ అంశంపై మహిళా మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాలు,21యువ మోర్చా ఆధ్వర్యంలో నమో మారథాన్,25 ప్రవాస్ కార్యక్రమం కింద బూత్ స్థాయిలో మొక్కలు నాటడం,27 ఎంపీ, ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో దివ్యాంగులకు సన్మానం, ఉపకరణాల పంపిణీ,28 విశిష్ట వ్యక్తుల (పద్మశ్రీ, పద్మభూషణ్, పద్మవిభూషణ్, అర్జున అవార్డు గ్రహీతలు) సన్మానం %-% హైదరాబాద్‌లో వచ్చే నెల 02 మహాత్మా గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రాలకు పుష్పాంజలిఈ కార్యక్రమాలన్నీ విజయవంతం కావడానికి ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని సమావేశం తీర్మానించింది.ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా, జిల్లా సేవా పక్వాడ కన్వీనర్ పసుమర్తి సతీష్, సేవా పక్షం కన్వీనర్ ముత్యాల చంద్రశేఖర్, కో-కన్వీనర్ పేరం ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఉపాధ్యక్షుడు అల్లడా వెంకటసుబ్బారావు, సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్ మోహన్ రావు, ఆవుల సుబ్బారావు, ఓబీసీ మోర్చా నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా నాయకులు ములిశెట్టి నిఖిల్, అన్నం హరీష్, బూత్ అధ్యక్షులు గంగులకుర్తి రామాచారి, గార్లపాటి శ్రీను, దురుషోజు పాండురంగాచారి, కెల్లా అప్పారావు, లంకా జాన్సీ, కు. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సోషల్ మీడియా నూతన జిల్లా కోఆర్డినేటర్ కి నియామక పత్రం అందజేత



**భద్రాచలం అర్బన్ ,సెప్టెంబర్ 13( మనం న్యూస్):** హైదరాబాద్ గాంధీ భవన్ లో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయభాను, అన్ని జిల్లాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ లు, నియోజకవర్గ అధ్యక్షులు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా నూతన జిల్లా కోఆర్డినేటర్ గా నియమించబడిన చింతిరాల అరుణ్ రాజ్ కు నియామక పత్రం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ రోషిని జైస్వాల్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తిక్.

## వ్యక్తి ఆచూకీ కోసం కుటుంబీకులు విజ్ఞప్తి



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):** దుమ్ముగూడెం మండల కేంద్రం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన కామెడీ శ్రీను అనే వ్యక్తి ఆచూకీ కోసం కుటుంబీకులు విజ్ఞప్తి చేస్తున్నారు. కామెడీ శ్రీను సెప్టెంబర్ 8వ తేదీన ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయాడు. అప్పుడు నుండి తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబీకులు బంధువులు, తెలిసిన వారి వద్ద వెతికిన ఆచూకీ లభించలేదు. కామెడీ శ్రీను ఎవరికైనా కనబడితే కుటుంబీకులకు ఆచూకీ అందించాలని కుటుంబీకులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇతను కనబడితే మొబైల్ నెంబర్లు 8374032930 9182367192 లకు ఫోన్ చేసి తెలపగలరని విజ్ఞప్తి చేస్తున్నారు. దీంతోపాటు వాట్సాప్ గ్రూపులో షేర్ చేసి కామెడీ శ్రీను కనిపించడం లేదన్న విషయం అందరికీ తెలిసేలా చేసి సహాయం చేయగలర కుటుంబీకులు కోరుతున్నారు.

## గ్రీన్ భద్రాద్రి సేవలు అమూల్యం

**– సీనియర్ రాజకీయనాయకులు యస్. ఏ. రసూల్**



**భద్రాచలం, సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** భద్రాచలం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రిటైర్డ్ డివిజనల్ ఇంజనీర్ దారా మల్లిఖార్జున రావు 82 వ పుట్టినరోజు సందర్భంగా వాకర్స్ క్లబ్, భద్రాచలం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత మాట్లాడుతూ పుట్టినరోజు,పెళ్లిరోజుల సందర్భంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యస్. ఏ. రసూల్ మాట్లాడుతూ భద్రాచలం పట్టణంలో వేల మొక్కలు నాటి పచ్చని భద్రాద్రిగా తీర్చి దిద్దిన ఘనత గ్రీన్ భద్రాద్రిదే అని, గ్రీన్ భద్రాద్రి సేవలు అమూల్యం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు,ఇ. రంగారెడ్డి, రామరాజు,దారా బాలాజీ రావు, కొదుమూరి రామక్రిష్ణ, గాలి రామ్ మోహన్ రావు, వాసు,యేగి రమణ, వాకర్స్ క్లబ్, భద్రాచలం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కరించాలి..

**– రాజుపేట కాలనీవాసులకు కరెంటు మీటర్లు శాంక్షన్ చేయాలి**



**భద్రాచలం, సెప్టెంబర్ 13 (మనం న్యూస్ ):**-రాష్ట్ర విభజనలో ఏపీలోని ఎటపాక, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలోకి చేర్చిన రాజుపేట కాలనీవాసులకు, కరెంటు మీటర్లు మంజూరు చేయాలని కోరుతూ సిపిఎం 20వ వార్డు కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీసీఎల్ ఏఈ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి మాట్లాడుతూ రాష్ట్ర విభజన సందర్భంగా దాదాపు 12 సంవత్సరాల క్రితం భద్రాచలం గ్రామపంచాయతీ లో ఉన్నటువంటి రాజుపేట కాలనీ, ఏపీలోని ఎటపాక, పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో చేర్చినారు. అప్పటినుండి కొత్తగా ఇవ్వవలసిన కరెంటు కనెక్షన్ల విషయంలో ఉభయ రాష్ట్రాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులు రెండు రాష్ట్రాలకు సంబంధించిన విద్యుత్ లైనులు, ట్రాన్స్ మిషన్ విభజన చేయలేదని, చెబుతూ వినియోగదారులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. కొత్త మీటర్లు ఇచ్చే విషయంలో స్పష్టత లేకపోవడంతో ఇటు తెలంగాణ అటు ఆంధ్ర అధికారుల వ్యవహారంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గత పది సంవత్సరాలుగా సంబంధిత అధికారులకు ఈ సమస్యపై పలుమార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. ఆంధ్ర తెలంగాణ విద్యుత్ ఉన్నతాధికారులు కూర్చుని ఈ సమస్యకు పరిష్కారం చూపాలని లేని పక్షంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి కనక శ్రీ, శాఖా కార్యదర్శులు జి నాగలక్ష్మి, కాకా రమణ, వినియోగదారులు దేవి, కర్రీశివ,నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం సంఘీభావం




**దుమ్ముగూడెం సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** తమ సమస్యల పరిష్కారం కోసం గత రెండు రోజులుగా నెరవరిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలల సంక్షేమ హాస్టల్ల డైలీ వేజ్ వర్కర్ల సమ్మెకు సిపిఐ ఎమ్ ఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ అనుబంధ ప్రజా సంఘమైన వ్యవసాయ కార్మిక సంఘం సంఘీభావం తెలిపింది. ఈ మేరకు ఆర్లగూడెం, నారాయణరావు పేట ఆ సినిమా పాఠశాలల లో సమ్మె చేస్తున్న డైలీ వేజ్ వర్కర్లను వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్యదర్శి దాసరి సాయన్న కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ఆశ్రమ హాస్టల్లో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్లకి 10 నెలల జీతాలు వెంటనే విడుదల చేయాలని గతంలో ఇచ్చిన జీతాలను పాత పద్ధతిలో అమలు చేయాలని, వర్కర్ల కుటుంబంలో మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, డైలీ వేజ్ వర్కర్లను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మి వీరస్వామి సత్యం పరమేశు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



## ఆదివాసి హక్కులు - చట్టాలపై సెమినార్ లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం

**భద్రాచలం ,సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** భద్రాచలం మండలంలో ఆదివాసి అభ్యుదయ భవన్లో ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆదివాసి హక్కుల ప్రకటించిన రోజు సెప్టెంబర్ 13వ తారీకు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆదివాసి హక్కులు - చట్టాల పై సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి హక్కులు - చట్టాలపై అవగాహన పై మాట్లాడుతూ ఆదివాసులందరూ ఐకమత్యంతో ఉండి పోరాడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఖణవగ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...



## విద్యార్థి అనుమానాస్పద మృతి

**భద్రాచలం క్రైమ్ సెప్టెంబర్ 13( మనం న్యూస్ ) :**

భద్రాచలంలోని ప్రవేట్ విద్యాలయ లంలో రెండవ తరగతి చదువు తున్న లోకేష్ అనే బాలుడు అనుమాన ాస్పద మృతి చెందాడు.. విద్యార్థికి పిడుసు రావడం వలన క్రిందపడి గాయం అవటం వలన పాఠశాల యాజమాన్యం ఆసుపత్రికి తరలించగా అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు . పాఠశాల వద్ద ఆందోళన చేపట్టిన కుటుంబ సభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘల నాయకులు ,దళిత సంఘం ప్రతినిధులు. విద్యార్థి మృతికి పాఠశాల యాజమాన్యం బాధ్యత వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రీ ప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాలలోనే అమలు చేయాలి

**– ఫేస్ క్యాప్చర్ యాప్ రద్దు చేయాలి – టీచర్లకు 5 జి మొబైల్ ఫోన్లు ఇవ్వాలి**
**– అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి**






**చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** ప్రైమరీ విద్యను అంగన్వాడీ కేంద్రంలోనే అమలు చేయాలని సిఐటియు అనుబంధ తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాలుగవ మహాసభ చర్ల లోని రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా ఈసం వెంకటమ్మ, పాయం రాధాకుమారి వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జయలక్ష్మి మాట్లాడుతూ ఐసిడిఎస్ నిబంధనలకు విరుద్ధంగా ప్రీ ప్రైమరీ విద్యను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాశాఖలో కలపడం అన్యాయమని అన్నారు. ఐ సి డి ఎస్ నిబంధన ప్రకారం ప్రీ ప్రైమరీ విద్య అంగన్వాడి కేంద్రంలోనే కొనసాగించాలని విజ్ఞప్తి చేసారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నిబంధన అంగన్వాడీ టీచర్లకు గుదిబండలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేయని 2జి మొబైల్స్ ఇచ్చి మొత్తం పని ఆన్లైన్ లో చేయాలని ఒత్తిడి చేయడం వలన అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మానసిక క్షోభకు గురై అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫేస్ క్యాప్చర్ యాప్ రద్దుచేసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 5జి మొబైల్ ఫోన్ లను అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను అంగన్వాడీ కేంద్రంలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కేంద్రాలు ఇచ్చే లబ్ధిదారులను ఆధార్ తో అనుసంధానం చేసి పేదలకు పోషకాహారాన్ని కేంద్ర ప్రభుత్వం దూరం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని గుడ్డిగా సమర్థిస్తోందని, రాష్ట్రంలో ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసేందుకు బిజెపి ప్రభుత్వం చేస్తున్న చర్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిఘటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలన్నీటిని నెరవేర్చాలని జయలక్ష్మి డిమాండ్ చేశారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ తో పాటు ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియా పోరాట ఫలితంగానే రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్లకు మెయిన్ టీచర్లుగా ప్రమోషన్లు, వేసవి సెలవులను సాధించుకోగలిగామని తెలిపారు. అంగన్వాడి టీచర్స్ హెల్పర్ల సమస్యలు పరిష్కారం కోసం సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా మంత్రుల నివాసాల ముందు ధర్నాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు జయలక్ష్మి తెలిపారు. మహాసభ ప్రారంభానికి ముందు సిఐటియు జెండాని తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు విజయశీల ఆవిష్కరించారు. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి మాట్లాడారు. యూనియన్ జిల్లా కార్యదర్శి గిరిగాని పద్మ గత మూడు సంవత్సర కాలంలో జిల్లా వ్యాప్తంగా అంగన్వాడి టీచర్లు, హెల్పర్స్ సమస్యలపై నిర్వహించిన పోరాటాలను, సాధించిన విజయాలను, కమిటీ పనితీరును నివేదిక రూపంలో మహాసభ ముందు ఉంచారు. ఈ నివేదికపై జిల్లాలోని 11 ప్రాజెక్టుల నుండి హాజరైన 250 మంది ప్రతినిధులు చర్చలు జరిపారు. మహాసభ సందర్భంగా ఇటీవల కాలంలో మృతి చెందిన నాయకులు, కార్యకర్తలకు నివాళులర్పించారు. మహాసభలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రైతు సంఘం మండల కార్యదర్శి మచ్చా రామారావు, నాయకులు నవీన్, సిఐటియు నాయకులు బాలాజీ, అంగన్వాడి నాయకురాలు శకుంతల, వీరభద్రమ్మ, స్వరూప, కళావతి, రాజ్యలక్ష్మి, కృష్ణవేణి, భాను, జయసుధ, కమలాదేవి, గజలక్ష్మి, జానకి, సావిత్రి పాల్గొన్నారు.

# అమర వీరులను స్మరించుకుందాం

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కల్లూరి**



**చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** 77వ తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించుకుంటూ అమరవీరులను స్మరించుకొని వారికి ఘనంగా నివాళు లర్పించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరు వెంకటేశ్వరరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం చర్ల లోని సిపిఐ కార్యాలయంలో జరిగిన 77వ వార్షికోత్సవ సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నిజాం నిరంకుశ పాలనకు తొత్తులుగా వ్యవహరించిన పటేల్, పట్వారి, జమీందారులను తరిమికొట్టిన కమ్యూనిస్టు గెరిల్లాలకు జోహార్లని, నాటి వీరి స్ఫూర్తిని నేటి యువతరానికి అందిస్తున్నట్లు తెలిపారు. 1948 సెప్టెంబర్ 17న కమ్యూనిస్టుల సాయుధ పోరాట ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైందని వెల్లడించారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం నైజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ పోరాటాన్ని హిందూ, ముస్లింల ఘర్షణలుగా చూపే మతోన్మాదుల కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చీకటి ఒప్పందం ఫలితంగానే నిజాం రాజుకు గవర్నర్ పదవి అని ఆరోపించారు. తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగానే నిజాం నిరంకుశ పాలన రద్దయింది తప్ప పటేల్ సైనిక చర్యల వల్ల కాదని స్పష్టం చేశారు. సాయుధ పోరాటంలో 4 వేల మంది యువకిశోరాలు చనిపోయారని, 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి పెట్టిన చరిత్ర సిపిఐ దని వెల్లడించారు. అమరవీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అప్పుడే వారికి ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూపా పోతయ్య, సీనియర్ నాయకులు నూప తిరుపతిరావు, పాలంచ రామారావు, సహాయ కార్యదర్శి కోటి ముత్యాలరావు, చల్లా లక్ష్మీనారాయణ, పాలెం సత్యనారాయణ, కోడి రెక్కల రాజారావు, కోవాసి దేవయ్య, భీమయ్య, మడకం నందయ్య, మురళి, గుండె సమ్మయ్య, నూప రాము, శంకర్, గుండు శ్రీను, మడకం కమలేష్ తదితరులు పాల్గొన్నారు.

మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



# చర్ల


## వైద్యురాలిని సన్మానించిన పెద్దిరెడ్డి



**చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా బాధ్యతలు స్వకరించిన గైనకాలజిస్ట్ డాక్టర్ శ్రావణిను భద్రాచలం అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోర పెద్దిరెడ్డి శనివారం మర్యాద పూర్వకంగా కలుసారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణిను శాలువాతో సత్కరించి జ్ఞాపిలను అందచేసారు. ఏజెన్సీ ప్రాంత మహిళలు స్త్రీసంభందిత వ్యాధులతో బాదపడితే ఇన్నాల్లూ భద్రాచలం వెల్లాల్సి వచ్చేదని, ఇకపై స్థానికంగా వైద్య సేవలందదం మహిళా లోకానికి సంతోషకరమైన విషయమని అన్నారు. చర్ల వైద్య చరిత్రలో ఒక ఎం ఎస్ గైనకాలజీ వైద్యురాలు సేవలందించడం ఇదే మొదటిసారని గుర్తుచేసారు. ఈ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. గైనకాలజీ వైద్యురాలిని నియమించి ఏజెన్సీ మహిళల కష్టాలను తీర్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, భద్రాచలం ఎం ఎల్ ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అదికారి డాక్టర్ రవిబాబులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బీజాపూర్ ఎన్ కౌంటర్ మృతుల గుర్తింపు

**– ఒక్కో మావోయిస్టుపై రూ. 8 లక్షల రివార్డు**





**చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా గంగలూరు అటవీప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎదురుకాల్పులలో మృతిచెందిన ఇద్దరు మావోయిస్టులను గుర్తించినట్లు జిల్లా ఎస్ పి డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ వెల్లడించారు. మృతిచెందిన వారి ఇద్దరిపై తలో ఎనిమిది లక్షల రివార్డు ఉన్నట్లు తెలిపారు. మృతిచెందిన వారిలో పిపిసిఎం కంపెనీ నంబర్ 1, ప్లాటూన్ నంబర్ 1 సభ్యుడు పొడియం హిడ్మా, ప్లాటూన్ నెంబర్ 1 సభ్యుడు మడకం మున్నా ఉన్నట్లు తెలిపారు. ఎన్ కౌంటర్ లో డి ఆర్ జి బలగాలు పాల్గొన్నట్లు తెలిపారు. ఘటనా ప్రాంతం వద్ద నుండి 303 రైఫిల్, 12 బోర్ గన్, పేలుడు పదార్థాలు, నిత్యావసర వస్తువులు, ఒక మ్యాగజైన్, నాలుగు లైవ్ రౌండ్లు, బ్యాటరీలు, కార్డెక్స్ వైర్, స్కానర్ సెట్, మావోయిస్టు సాహిత్యం స్వాదీన పరుచుకున్నట్లు ఎస్ పి వెల్లడించారు.

## 14 అడుగుల మావోయిస్టు స్థూపం ధ్వంసం



**చర్ల, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కాంకేర్ జిల్లాలో 14 అడుగుల మావోయిస్టు స్మారక స్థూపాన్ని భద్రతా బలగాలు ధ్వంసం చేసాయి. కాంకేర్ జిల్లా పర్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి పట్టేకల్ అటవీప్రాంతంలో బి ఎస్ ఎఫ్ జవాన్లు కూంబింగ్ నిర్వహిస్తుండగా ఈ స్థూపాన్ని గుర్తించాయి. భారీ వర్షాలు, కష్టతరమైన దారుల గుండా అటవీప్రాంతంలో వాగులు, వంకలు దాటుకుంటూ స్థూపం వద్దకు చేరుకుని కూల్చివేసాయి.

మనం



పినపాక

మణుగూరు -అశ్వాపురం - పినపాక - కరకగూడెం - ఆళ్లపల్లి

# జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా 317 కేసులు పరిష్కారం

### – రాజీమార్గమే రాజమార్గం మేజిస్ట్రేట్ కంభపు.సూరి రెడ్డి



**మణుగూరు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేజిస్ట్రేట్ కంభపు.సూరి రెడ్డి మాట్లాడుతూ రాజీ మార్గం-రాజ మార్గం, రాజీ పడదగిన కేసుల్లో రాజీ చేసుకొని వారి సమయాన్ని కుటుంబ అభివృద్ధికై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కు కేసుల్లో కూడా వాది, ప్రతివాదులు ఇరువురు కలిసి రాజీ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ లావణ్య, డీఎస్పీ రవీందర్ రెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ అంకం. సర్వేశ్వరరావు, లోక్ అదాలత్ మెంబర్ కె వీర మధుసూదన్, లీగల్ ఎయిడ్ మెంబర్ పోశం భాస్కర్ మరియు న్యాయవాదులు, మణుగూరు సి ఐ నాగబాబు, ఏడూళ్ళ బయ్యారం సి ఐ వెంకటేశ్వర్లు, బ్యాంకర్లు, పోలీస్ సిబ్బంది, కక్షిదార్లు పాల్గొన్నారు.

# టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ స్టేట్ కన్వీనర్ గా గద్దల రమేష్

### -నియమక పత్రాన్ని అందించిన టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు

### – ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం



**మణుగూరు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** నియోజకవర్గం టీపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గద్దల రమేష్ ని నియమిస్తూ టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం శనివారం ఆయన నివాసంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గద్దల రమేష్ మాట్లాడుతూ గత 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లేకపోయినా పార్టీకి కట్టుబడి ఉండి పార్టీ కోసం పనిచేసిన నాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ గా నియమించినందుకు గద్దల రమేష్ ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం కి ,ఏఐసీసీ అధ్యకులు మల్లికార్జున్ ఖర్గే కి, ఏఐసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మెన్ రాజేంద్ర పౌలు గౌతం కి,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి జిల్లా డీసీసీ అధ్యక్షులు పొదెం వీరయ్య కి ధన్యవాదములు గద్దల రమేష్ తెలిపారు.

# ఆదివాసీలకు దోమతెరలు పంపిణీ



**అశ్వాపురం, సెప్టెంబర్ 13,( మనం న్యూస్ ):** మండల పరిధిలోని మల్లెలమడుగు గ్రామపంచాయతీలో వలస ఆదివాసీలు నివాసం ఉండే చింతకుంట గ్రామస్తులకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి దోమతెరలను పంపిణీ చేశారు. చింతకుంట లో కరెంటు లేనందున, ప్రస్తుత సీజన్ లో దోమలు అధికంగా ఉన్నందున, వారికి సహాయ పడాలనే ఉద్దేశ్యం తో దోమతెరలు పంపిణీ చేసినట్లు సిఐ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, చింతకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

# గైనకాలజిస్ట్ నియామకంలో ప్రత్యేక చొరవ చూపాలి

### – ఏరియా టిబిజికె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి



**మణుగూరు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మణుగూరు ఏరియా సింగరేణి వైద్యశాలకు చెందిన సీనియర్ సర్జన్ డి.వై సి యం ఓ జ్యోతిర్మయి హాస్పిటల్ కు వచ్చే కార్మిక వారి కుటుంబ సభ్యులకు అత్యంత నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందిస్తుందని ఆమె అందించే వైద్య సేవలు కార్మిక వారి కుటుంబ సభ్యులు సంతృప్తి,సంతోషం వ్యక్తం చేస్తున్నారని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు తెలిపారు.. ఏరియా కార్మిక వర్గ సంక్షేమానికి, వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత ఇచ్చే మణుగూరు యాజమాన్యం హాస్పిటల్ లో గైనకాలజిస్ట్ డాక్టర్ నియామకంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆయన కోరారు.ప్రతి గురువారం కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రి నుంచి మణుగూరు సింగరేణి హాస్పిటల్ కు వచ్చే గైనకాలజిస్ట్ డాక్టర్ వైద్య సేవలు గడచిన 5 వారాల నుంచి నిలిచిపోవడంతో గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు ఏరియాలో ఉన్న మొత్తం కార్మికులలో ఎక్కువ సంఖ్యలో యువ కార్మికులే అధికంగా ఉండటం మూలంగా గైనకాలజిస్ట్ అవశ్యకత ఏరియా నందు అధికంగా ఉందని గైనకాలజిస్ట్ లేకపోవడంతో వైద్య సేవలు పొందడానికి గర్భం దాల్చిన స్త్రీలు కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రికి రాకపోకలు చేయవలసి రావడం గర్భందాల్చిన మహిళలు దూర ప్రయాణాలతో అనేక అవస్థలు ఎదుర్కోవలసి వస్తుందని తెలిపారు.. గర్భం దాల్చిన స్త్రీలు ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదమే అని దూర ప్రయాణాల వల్ల మహిళల శరీరతత్వాన్ని బట్టి . గర్భస్రావం అయ్యే అవకాశాలు ఉంటాయని వైద్యులే సూచిస్తున్నారని దీనిపై యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపాలని ఆయన తెలిపారు మణుగూరు ఏరియా లో ప్రైవేట్ ఆసుపత్రిలలో గైనకాలజిస్ట్ డాక్టర్ లు అందుబాటులో ఉన్నారని ఏరియా కార్మిక వారి కుటుంబ సభ్యుల అరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని నిమ్స్ టారిఫ్ పద్ధతి ద్వారా లోకల్ గైనకాలజిస్ట్ వైద్య సేవలు తీసుకోవాలని గతంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం సంబంధిత వైద్య అధికారులకు వినతి పత్రం ఇవ్వడం, డైరెక్టర్ (పా) ను ప్రత్యేకంగా కలిసి కూడా కోరడం జరిగిందని సంక్షేమానికి, ఆరోగ్యానికి అత్యంత అధిక ప్రాధాన్యత ఇచ్చే మణుగూరు యాజమాన్యం గైనకాలజిస్ట్ నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, రామాచారి, ముకేశ్ కుమార్, మస్తాన్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీ, జెసిబి స్వాధీనం

**అశ్వాపురం, సెప్టెంబర్ 13( మనం న్యూస్ ):** మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో అక్రమంగా ఇసుక స్టాక్ ఏర్పాటు చేసి, శనివారం ఇసుకను ఇల్లందుకు తరలిస్తున్న ఇసుక లారీని, మరియు లోడు చేసిన జెసిబిని అశ్వాపురం పోలీసులు సీజ్ చేసి కేసు నమోదు చేశారు . మంచి కంటి నగర్ కు చెందిన ఊకే సతీష్, ఇల్లందుకు చెందిన లారీ డ్రైవర్ భూక్య జానీ మరియు జెసిబి ఓనర్ పరుచూరి రాకేష్ లపై కేసు నమోదు చేసినట్లు సిఐ జి అశోక్ రెడ్డి తెలిపారు .



# ఎస్టి జాబితా నుండి లంబాడీలను తొలకింగించాలి...

### – ఆదివాసీ నాయకుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ...

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** చట్ట బద్ధత లేని లంబాడీ లను ఎస్టి హెూదా తొలగించాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మహిపతి అరుణ్ కుమార్ తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడం వెంకటేశ్వర్లు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణీకరణ, నాగరిక, ఆర్థిక అభివృద్ధి చెందిన సమాజానికి దూరంగా షెడ్యూల్ ప్రాంతాలలో షెడ్యూల్ ఏరియాలో అట్టడుగున కూడు, గుడ్డ లేనటువంటి జీవనం సాగించిన మా ఆదివాసీలు 1950లో మమ్ములని ఎస్టీలుగా గుర్తించడం జరిగిందని ఆ రోజుకి ఈ రోజుకి అడవితో మమేకమై జీవనం సాగిస్తున్నామని అన్నారు. కానీ ఈరోజు సీతారామ్ నాయక్, బెల్లయ నాయక్ మాట్లాడుతున్న తీరు చూసి తెలంగాణ సమాజం నవ్వుకుంటుందని అన్నారు. రాజ్యాంగ 1950లో అమలులోకి వచ్చినప్పుడు వారి పరిస్థితి ఏంటి అని అప్పుడు 9 గంటలకు ఆర్టికల్ 342 ప్రకారం ఎస్టీ గుర్తింపు ఉన్నది మీకు తెలియదని వారు మండిపడ్డారు.లంబాడీల ను 1976 కేవలం విద్య పరంగా వెనకబడి ఉన్నారనే విద్య ను అందించడం కొరకు జి ఓ ఎం ఎస్ నెంబర్ 109 తీసుకువచ్చిందన్నారు. లంబాడీలకు డి ఎన్ టి హెూదా ఇచ్చిన మాట సమాజానికి తెలియదా దానికి నువ్వు షెడ్యూల్ ట్రైబల్ గా గుర్తింపు ఉంది జీవో కు చట్టానికి తేడా తెలుసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మీరు అనుభవిస్తున్న రాజకీయ పదవులు మావి, మీరు అనిభవిస్తున్న రిజర్వేషన్ మాది, మీరు చదువుకున్న ఐటీడీఏ స్కూల్స్ మావి, మీరు చేస్తున్న ఉద్యోగాలు మావి, మీరు అనుభవిస్తూనా షెడ్యూల్ ఏరియా లో భూమి మాది, ప్రభుత్వ సబ్సిడీ పథకాలు మావి, మా ఆదివాసీల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మా రిజర్వేషన్లను పూర్తిగా లంబాడీ సోదరులు అనుభవిస్తున్నారు. కాబట్టి వారిని ఎస్టి హెూదా నుండి తొలగించమని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం లో న్యాయ సమీక్షా జరిపించలని సుప్రీం కోర్టును కోరుతున్నామని, మా ఆదివాసీ సమాజం తరుపున తెలంగాణ ప్రభుత్వని, భారత ప్రభుత్వని విచారణ పరదర్శకంగా జరిగే విధంగా సహకరించాలి కోరుకుంటునం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షులు పాయం రమేష్, జెడ్పిటిసి కొమరం హనుమంతరావు, పెండ కట్ల పాపారావు, ఎక్స్ ఎంపీపీ కోండ్రు మంజు భార్గవి, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయం పాయం నరసింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాయం రామ నరసయ్య, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు కొమరం వెంకటేశ్వర్లు, ఏఈడబ్ల్యుసిఏ లీగల్ అడ్వైజర్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మడకం శ్రీను, ఏఈడబ్ల్యుసిఏ రాష్ట్ర అడ్వైజర్ పోడియం బాలరాజు, పాయం సత్యనారాయణ, గోగ్గల వినోద్, అగ్ని, గోగ్గల లక్ష్మయ్య, పూణెం శ్రీను, గోగ్గల శ్రీను, బొమ్మల కనకరాజు, వెంకట కృష్ణ, జరా భాస్కర్, కొమరం చంద్రం, సుధాకర్, కేశవరావు, సతీష్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



మనం
జనం కోసం అక్షర యజ్ఞం.



ఇల్లందు
ఇల్లందు - కామేపల్లి - టేకులపల్లి - గుండాల

# నిరుద్యోగులను, గ్రూపు వన్ అభ్యర్థులను, దగా చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం...!

**– గ్రూపు వన్ అభ్యర్థులకు జరిగిన అన్యాయానికి విద్యాశాఖను తన వద్దనే ఉంచుకున్న ముఖ్యమంత్రి –రేవంత్ రెడ్డి నైతిక బాధ్యతను వహిస్తూ వెంటనే రాజీనామా చేయాలి–**

**– బిఆర్ఎస్వి, ఇల్లందు నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు కాసాని హరిప్రసాద్ యాదవ్....!**




**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** ఇల్లందు బి ఆర్ ఎస్ వి,విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు.శ్రీనివాస్ యాదవ్, ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్, ఆదేశాల మేరకు శనివారం జెకె కాలనీలోని లోని గ్రంథాలయం ఎదుట భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాయకులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు...ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి ఇల్లందు నియోజకవర్గ విద్యార్థి విభాగ నాయకులు కాసాని హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ...ఉద్యోగం సాధించాలనే తెలంగాణనిరుద్యోగ యువత ఆశలపై టీజీపీఎస్సీ నీళ్లు చల్లిందని, ఇల్లందు నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు కాసాని హరిప్రసాద్ యాదవ్ కాంగ్రెస్ప్రభుత్వంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూపు వన్ పోస్టుల భర్తీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి ఎదురు దెబ్బ తగిలిందని ఎద్దేవా చేశారు. ఎలాగైనా సరే గ్రూప్ 1 పరీక్షలను పూర్తిచేయాలని పట్టుదలకు పోయిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర అత్యంత న్యాయస్థానంహైకోర్టుదిమ్మతిరిగేలా షాక్ ఇచ్చిందనివిమర్శించారు. గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షల నిర్వహణ దగ్గర నుండి ఫలితాలు వెల్లడి వరకు కూడా అంతా అక్రమాలు చోటు చేసుకున్నాయని అవకతవకలు జరిగాయని దాఖలైన పిటిషన్ లపై రాష్ట్ర హైకోర్టు కీలకతీర్పునువెల్లడించడం అనేది అత్యంత శుభ పరిణామం అని అన్నారు. పక్షపాతంతో వ్యవహరించి ఉద్యోగ నియామక ప్రక్రియలోటీజీపీఎస్సీఅవకతవకలకు పాల్పడింది అని అన్నారు. కేవలం రెండు సెంటలనుండే 74 మందిర్యాంకర్లు, ఉండటంపట్లఅనేకఅనుమానాలకు తావు ఇస్తుందని ఇప్పటికీ ఈ విషయంలోహైకోర్టుకు టీజీపీఎస్సీ వివరణఇవ్వకపోవడం అనేక రకాల అవకతవకలు జరిగాయనిఅర్థంపడుతుందనిఇ దిఉద్దేశ పూర్వకంగానే జరిగిన కుట్ర అని దీని వెనక చాలా పెద్ద హస్తం ఉందని, గతంలో ఆరు నెలల క్రితమే గ్రూప్ వన్ పరీక్షలో అవకతవకలు జరిగాయని భారీ స్కాం జరిగిందని భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు మాట్లాడితే ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు హైకోర్టు ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పడం లేదని ఇప్పుడు ఎక్కడ ముఖాన్ని చాటు వేశారని ప్రశ్నించారు. అనేక కోట్ల రూపాయల వ్యాపారంతో గ్రూపు వన్ అభ్యర్థుల జీవితాలతో కాంగ్రెస్ప్రభుత్వంఆటలాడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టీఎస్పీఎస్సీలో కొంతమంది సిబ్బంది వలన పేపర్ లీకేజ్ జరిగినప్పుడు ప్రభుత్వమే స్వయంగా కేసు పెట్టి ఆవిషయాన్ని బయటకు తీసుకువచ్చిందే తప్ప ఎక్కడ కూడా దాచిపెట్టే ప్రయత్నం చేయలేదు అని అది భారత రాష్ట్ర సమితికి తెలంగాణ భావి భారత పౌరుల విద్యార్థుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని గ్రూపు వన్ పరీక్షలో ఎలాంటిదుర్వినియోగంజరగలేదని నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం దబాయించే ప్రయత్నం చేస్తుందని నిలదీసి ప్రశ్నించిన అభ్యర్థులపై లాఠీచార్జీలు చేసి కేసులు పెట్టి అరెస్టులు చేసిందని అయినా చివరకు న్యాయమే గెలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్ర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉన్నప్పుడు ఏ విధంగా అయితే ఉద్యోగాలు అమ్ముకున్నారో నేడు కూడా అదే విధంగానే కోట్ల రూపాయల స్కాంకు తెర లేపుతూ కాంగ్రెస్ నాయకులు గ్రూప్ 1 ఉద్యోగాలను అమ్ముకున్నారని, రేవంత్ రెడ్డి, ఏ విధంగా అయితే అధికారం చేపట్టకముందు ఆనాటి రోజులు తిరిగి తెస్తానని చెప్పాడో ఆ విధంగానే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిపాలన తీసుకువచ్చి రాష్ట్రంలోని అన్ని రంగాల ప్రజలను ఇబ్బందుల గురి చేయడమే కాకుండా నేడు తెలంగాణ భావి భారత సమాజా విద్యార్థులను నిరుద్యోగ అభ్యర్థులను కూడా మోసగిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా విద్యార్థుల కష్టంతో గద్దనికి కూర్చున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయరంగును విద్యార్థుల జీవితాలకు పూలమకుండా వారికి న్యాయాన్ని చేసి ఎటువంటి భేషజాలకు వెళ్లకుండా విద్యార్థుల జీవితాలను ఆగం చేయకుండా పరీక్షలు నిర్వహించాలని దీనికి పూర్తి బాధ్యత విద్యాశాఖను తన వద్దనే ఉంచుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నైతిక బాధ్యతను వహిస్తూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోబి ఆర్ ఎస్ వి, విద్యార్థి విభాగం నాయకులు, భూక్య సురేష్, నెమలి నిఖిల్, ఇంతియాజ్, వైకుంఠం, బిపిన్ నాయక్,ఎస్.కెచాంద్,పాషా, గండమల్ల రామకృష్ణ, గౌస్ పాషా, సోను, కిరణ్, కొండ్రు.రవికాంత్, ఎస్.కె వలి, ఎస్ కే సమీర్, ఎస్ కె సఫిక్, ఎస్.కె సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాప్యంలో తల్లిదండ్రులకు అండగా ఉండండి

**– జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి**

**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థఆధ్వర్యంలోఏర్పాటుచేసినారు.ఈకార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి, ముఖ్య అతిథిగాహాజరైనారు.ఈసందర్భంగావా రుమాట్లాడుతూఈవ ృధ్యకాలంలోకన్నతల్లిదండ్రులను పిల్లలు భారంగా భావిస్తున్నారు. పిల్లలుతల్లిదండ్రులకుఆస్తు లుపంచుకుంటున్నారు గానీ, వారి పోషణను, సంరక్షణను దృష్టిలో పెట్టుకోవడం లేదని, వృద్ధాప్యంలో తల్లిదండ్రులు వారి ఆర్థిక స్థితి బాలేక మనోవర్తికై కోర్టును ఆశ్రయిస్తున్నారని, చాలా కేసులు తమ దృష్టికి వచ్చాయని ఇది చాలా బాధకారమైన విషయం అని కావున కొడుకులైనా, కూతుర్లైన వారిని వృద్ధాప్యంలో ఇబ్బందిపెట్టకుండాసంరక్షించాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పిల్ అవకాశం ఉండదని.కక్షిదారుల ంగ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి, కీర్తిచంద్రిక రెడ్డి, చేతుల మీదుగా కక్షిదారులకు పులిహోర పొట్లాలను, మొక్కలు పంపిణీ చేసి విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ.ఇందిర, సీనియర్ న్యాయవాదులు ఎస్. వెంకట నరసయ్య, కొండ నారాయణ,ఎస్, వెంకటేశ్వర్లు, డీఎస్పీ చంద్రబాను, సీఐ. సురేష్ పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు,పొద్దుటూరినాగేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# ధనియాలపాడు జిపి లో రైతన్న ప్రాణాన్ని బలిగొన్న యూరియా బస్తా...!!

**– యూరియా కొరత లేదని బుకాయిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సంఘటనకి ఏ సమాధానం చెబుతారు–?**

**– మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్, పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్..!**



**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం తో పాటుగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇల్లందు నియోజకవర్గంలో యూరియా కొరత ఏ విధంగా ఉంది అనేది నేటి యదార్ధ సంఘటన అద్దం పడుతుందని, ఈ సంఘటనతో యావత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి అని మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్, ఆగ్రహించారు. ఈరోజు ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని ఇల్లందు మండలం ధనియాలపాడు గ్రామపంచాయతీ సేవ్య తండాకు చెందిన కుసుపోతు సుమన్ (29) యూరియా కోసం వెళ్లి యూరియా దొరకక అది కాస్తా భార్య భర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి విభేదాలు తలెత్తి మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడడం అనేది బాధాకరమైన సంఘటన అని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ , విచారం వ్యక్తం చేశారు. అనంతరం మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని అందించి ఆర్థికసహాయాన్నిఅందించారు...ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే %ఢ% బి ఆర్ ఎస్, పార్టీ ఇంచార్జ్ హరిప్రియ నాయక్, మాట్లాడుతూ ఇల్లందు ప్రధాన రహదారి వ్యవసాయ మార్కెట్ దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ లో యూరియా దొరకక రైతులు రోడ్డుపై నిరసన చేస్తుంటే, స్థానిక ఎమ్మెల్యే వచ్చి ఇల్లందు నియోజకవర్గంలో యూరియా కొరతఏలేదు కావాలని యూరియాకృత్రిమకొరతసృష్టించారని బుకాయించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే,ఈసంఘటనకి ఎటువంటిసమాధానం చెబుతారని ప్రశ్నించారు. యూరియా, కొరతపైసోషల్మీడియాలోపోస్టులుపెట్టినవారిపైవేళ్ళను నరుకుతామంటూ రౌడీయిజానికితెరలేపిన స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీనాయకులు వారి పరిపాలన దక్షతకు నిలువెత్తు నిదర్శనంగాబలిగొన్ననిండుప్రాణానికిఏవిధంగా పశ్చాత్తాపం చెల్లించుకుంటారని ప్రశ్నించారు. అసలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో యూరియా, కొరతనే లేదు అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నేడు యూరియా కారణంగా భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు ఏర్పడి, ఒక నిండు ప్రాణం బలవన్మరణం పాల్పడే విధంగా,యూరియా,కారణమవుతుంది అంటే యూరియా సంక్షోభం ఏ విధంగా ఉంది అనేది పూర్తిగా అర్థమవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, ఉన్నప్పుడు రెండు మూడు నెలలుముందుగానే యూరియా కట్టలు గోడౌన్లలో అందుబాటులో ఉంచేవారని, ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, ఉన్నప్పుడు రెండు దఫాలుగా కూడా ఒకసారి ఎమ్మెల్యే గాను ,మరోసారి జడ్పీ చైర్మన్ గాను పదవిలో ఉన్న మీకు ఏనాడైనా యూరియా కొరత ఇల్లందు నియోజకవర్గంలో కనిపించిందా..??? అని ఎమ్మెల్యే ని ప్రశ్నించారు.ఇన్ని రోజులుగా యూరియా, దొరకక నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే సమస్య పరిష్కార దిశగా ఎందుకు కృషి చేయడం లేదు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటికి నిన్న యూరియా, కొరతపై ప్రశ్నించిన టీ న్యూస్ బ్యూరో రిపోర్టర్ పై కూడా అక్రమ కేసులు బనాయించి ఎక్కడికక్కడ అణిచివేతల పర్వంతో పబ్బం గడుపుకునే విధంగా కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొనసాగుతుందని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ప్రజలలో అసలైన మార్పు మొదలైందని కేసీఆర్, ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ నేటి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ తేడాని ప్రజలు స్పష్టంగా గమనించారని రాబోయే కాలంలో కచ్చితంగా ప్రజాక్షేత్రంలో ప్రజలు కచ్చితంగా బుద్ధి చెప్పి తీరుతారని హెచ్చరించారు..ఈకార్యక్రమంలోఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపీపీ, దాస్యం ప్రమోద్ కుమార్, ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె గాజీ, గిన్నారపు రాజేష్, భానోత్ నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ.... ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**కరకగూడెం,సెప్టెంబర్ 13(మనం న్యూస్):**పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం విద్యార్థులకు సక్రమంగా ఇవ్వకపోవడంపై పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పినపాక మండల పరిధిలోగల ఐలాపురం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు వడ్డించే వంటకాలను పరిశీలించారు. నాణ్యతలేని పప్పు, ఆహార అందిస్తున్నారని వార్డెన్, హెడ్మాస్టర్ పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు . ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తిస్తారా ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ విద్యార్థులకు సంతులిత ఆహారం అందించడంలో ఇంత అలసత్వమా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అనంతరం అక్కడ వంట సిబ్బందిని అడిగి వంట వివరాలు తెలుసుకున్నారు. సుమారు 17 కేజీల అన్నాన్ని తక్కువగా ఉండారని, అలాగే కూరలు తక్కువగా ఉండాలని ఈ విద్యార్థులకు ఎలా సరిపోతాయంటూ ప్రశ్నించారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న మౌలిక సదుపాయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు.మెస్ పరిసరాల ను ఆయన స్వయంగా పరిశీలించి విద్యార్థులకు వండిన వంటలు ఎమ్మెల్యే స్వయంగా తిన్నారు. ఇలాంటి ఆహారం మీరు తింటారా అంటూ ఎమ్మెల్యే తీవ్రస్థాయిలో మండిపడ్డారు.అవుట్‌సోర్సింగ్ వంట సిబ్బంది సిబ్బంది సమ్మెలో ఉంటే తాత్కాలికంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోరా అంటూ హెడ్మాస్టర్లు ప్రశ్నించారు. విద్యార్థుల సంక్షేమంపై రాజీపడే ప్రసక్తే లేదని, సీఎం రేవంత్ రెడ్డి గారిది స్పష్టమైన దృష్టి,సంకల్పమని పేద ప్రజలకు నాణ్యమైన విద్య అందించడం కోసం ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసు కున్నారు. విద్యార్థులకు సమస్యలు ఉంటే తెలపాలను కోరారు. అనంతరం మేము పై ఏటీడీఓ తో చరవాణితో మాట్లాడారు. ఏటీడీవో కు పర్యవేక్షణ ఉండదా అంటూ ఏటీడీఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నిస్తున్నారా అంటూ ఆయన మండిపడ్డారు. మధ్యాహ్నం రెండు గంటలు అయినా 12:30కు పెట్టాల్సిన భోజనం ఎందుకు పెట్టడం లేదంటూ ప్రశ్నించారు. పిల్లలు ఎవరైనా కళ్ళు తిరగబడిపోతే ఎవరిది బాధ్యత అని ప్రశ్నించారు. కావాలని ప్రభుత్వానికి బురద పూయాలని చూస్తారా ప్రభుత్వ జీతాలు తీసుకోవడం లేదా అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పరిస్థితి ఇలా ఉంటే చర్యలు తప్పవంటూ హెచ్చరించారు. మరో మారు తనిఖీకు వస్తానని ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే అయితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ఆనంద్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, బండారు సాంబయ్య, అర్జున్, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ పేరు పలికే స్థాయి మీది కాదు

**- బి ఆర్ ఎస్ పాలనలో దోచుకుంది ప్రజలకు తెలుసు**
**- సోషల్ మీడియా తప్పుడు పోస్టులు పెట్టినా ప్రజలు నమ్మరు**
**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్**



**మణుగూరు, సెప్టెంబర్ 13(మనం న్యూస్):** మండల కాంగ్రెస్ అధ్యక్షులు పీరినాకి నవీన్. శనివారం నాడు మణుగూరు కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలలో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ ఉద్దేశించి పోస్టులు పెడుతూ క్షణిక ఆనందం పొందుతూన్నాడు మణుగూరు మండలంలో గొప్పలు చెప్పుకుంటున్న కార్మిక నాయకుడుగా అయన, జడ్పిటిసి గా నువ్వు పిడించుకొని దోచుకున్నది టిఆర్ఎస్ పార్టీ నాయకులు మీరు మిమ్ములని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు భయపడుతు న్నారు అనడం హాస్యాస్పదంగా ఉంది అందుకే మణుగూరు మండలంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎలక్షన్ లో మీకు వ్యతిరేకం గానే 15.000 పై మెజార్టీ వొచ్చింది మర్చిపోయారా అప్పుడు లేదా మీ టిబిజికెఎస్ నాయకుడికి భయపెట్టే దమ్ము అవన్నీ మర్చిపోయి మాట్లాడటం హాస్యాస్పందం కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పే అర్హత కూడా లేని వ్యక్తులు మీరు జాగ్రత్త మాట్లాడకపోతే ఊరుకునే ప్రసక్తి లేదు అని ప్రకటనలో తెలుజేశారు.

# బహుజన బతుకమ్మ కార్యక్రమం కరపత్రం ఆవిష్కరణ



**గుండాల సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** ప్రకృతి విధ్వంసంకు వ్యతిరేకంగా, స్త్రీల రక్షణ కోసం, ఆదివాసుల మనుగడ కోసం, బహుజన బతుకమ్మను ఒక ఉద్యమంగా కొనసాగిద్దాం అని విమలక్క ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండల కేంద్రంలో బహుజన బతుకమ్మ కార్యక్రమం కరపత్ర ఆవిష్కరణ జరిగింది. అనంతరం రైతుకూలీ సంఘం రాష్ట్రఉపాధ్యక్షుడు మోకాళ్ళ సమ్మన్న మాట్లాడుతు....ప్రకృతి విధ్వంసం అంటేనే ప్రజలపై యుద్ధం. ప్రకృతికి మరోరూపం స్త్రీ. నేడు ప్రకృతిని సామ్రాజ్యవాదుల లాభంకోసం పాలకులు దారదత్తం చేస్తున్నారు. గుట్టలను, అడవులను ధ్వంసం చేయడంతో ప్రజల జీవనవిధానం చిన్నభిన్నం అయ్యింది. అభయారాణ్యాల పేర ఆదివాసులను అడవికి పరాయి వారిని చేస్తున్నారు. మూలవాసులైన ఆదివాసులపై యుద్ధం మొదలెట్టినారు.. అడవిలోని పచ్చని ఆకులు నెత్తురు పులుముకుంటున్నాయి. మోడీ -అమిత్ షాల నేతృత్వంలో ఈ నరమేధం కొనసాగుతుంది. అమరులైన ఆదివాసీలకు బహుజన బతుకమ్మ విప్లవ జోహార్లు అర్పిస్తుంది. మహిళలపై జరుగుతున్న హత్యచారాలకు, లైంగిక వేధింపులకు, హత్య కాండలను నిరసిస్తూ పూల కవాతు తో తేదీ 25 సెప్టెంబర్ -2025న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం ఉల్వనురులో జరుగు బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. గ్రానెట్ రాయి తరలింపు పేర గుట్టలాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా ఇవ్వడంతో పశు గ్రాసం లేక పశువులు కబేలాలకుతర్లుతున్నాయి. నేడు ప్రకృతి విధ్వంసంకు వ్యతిరేకంగా స్త్రీల రక్షణ కోసం, ఆదివాసుల మనుగడ కోసం, బహుజన బతుకమ్మను ఒక ఉద్యమంగా కొనసాగిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎస్ నాయకులు గొల్లపల్లి రమేష్, తుడుందెబ్బ నాయకులు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ గుండాల మండల అధికార ప్రతినిధి పెండకట్ల దుర్గ, సీపీఐ అనుబంధం వ్యవసాయ కార్మిక సంఘం జాయింట్ సెక్రెటరీ బచ్చల రామయ్య, శ్రీను, బొమ్మెర్ల రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు..!!

**ఇల్లందు డి.ఎస్.పి చంద్రభాను, ఇల్లందు సిఐ తాటిపాముల సురేష్,**



**ఇల్లందు, సెప్టెంబర్ 13 (మనం న్యూస్) :** రాష్ట్రానికి భారీ వర్షసూచన ఉన్నదని భారత వాతావరణ కేంద్రం (ఐఎండీ) తెలిపింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని పేర్కొన్నది.దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో శని, ఆదివారాల్లో (సెప్టెంబర్ 13, 14) భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో వర్షాలు కురిసే చాన్స్ ఉన్నదని తెలిపింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.ఇక ఆదివారంనుంచి ఈ నెల 16 వరకు ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్న ఐఎండీ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ ఇచ్చింది. ఉరుములు, మెరుపులతోపాటు 30-, 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, శనివారం కూడా ఈ ప్రభావంకొనసాగవచ్చని తెలిపింది. ప్రజలు అనవసర ప్రయాణాలుమానుకోవాలనిసూచించింది.కాగా, శుక్రవారం కరీంనగర్, మెదక్, జనగాం, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, సిద్దిపేట, హన్మకొండ, యాదాద్రి, కామారెడ్డి, నాగర్ కర్నూల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసినట్లు ఐఎండీ తెలిపింది. ఈ నెల 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొన్నది.కాగా, భారీ వర్షాల సమాచారంతో ప్రభుత్వం, జీహెచ్ఎంసీ,ఎస్డీఆర్ఎఫ్, పోలీసు విభాగాలను అప్రమత్తం చేసింది. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ టీమ్సను సిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అవసరమైతే ఎస్డీఆర్ఎఫ్, నిధులతో సహాయక చర్యలు చేపట్టాలని సూచించింది అని తెలిపారు.

# కేటీఆర్ కి అమెరికా లో దక్కిన అరుదైన గౌరవం పట్ల హర్షం



**దుమ్ముగూడెం సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర తొలి ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ( కేటీఆర్ ) ని అమెరికా దేశ ప్రతిష్ట అవార్డ్ గ్రీన్ లీడర్ షిప్ అవార్డ్ కు ఎంపిక చేసిన సందర్భముగా ఆయనకు దుమ్ముగూడెం మండల బి ఆర్ ఎస్ పార్టీ శుభాకాంక్షలు తెలియజేసింది. మండల కేంద్రం లక్ష్మీనగరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కో కన్వీనర్లు కనితి రాముడు, ఎండి జానీ పాషాలు మాట్లాడుతూ ఒక తెలుగు వ్యక్తికి దొరికిన అరుదైన గౌరవమని, తెలుగు ప్రజలు అందరు గర్వపడే విధంగా ఉన్నదని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో సుస్థిరపాలన, పర్యావరణ పరిరక్షణ లో ఆయన చేసిన కృషికి గాను ఈ అవార్డ్ దక్కటం ఎంతో అభినందనియం అని వారు ఆయనను కొనిఆడారు ఈకార్యక్రమంలో పార్టీ భద్రాచల నియజకావర్గ పార్టీ లీగల్ సెల్ కొత్త మల్లేశ్వరావు పార్టీ సీనియర్ నాయకులు వాగే వెంకరేశ్వరావు దామెర్ల శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ సరియం సీతారాం మాజీ ఉపసర్పంచ్ కొరస నరసింహారాయి పార్టీ నాయకులు తంత్రపల్లి వెంకటేశ్వరావు జిలకర గంగరాజు తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో భారీ వర్షం..

**- ఉప్పొంగిన కిన్నెరసాని వాగు...**
**- పిడుగుపాటుకు మహిళకు స్వల్ప గాయాలు..**

**ఆళ్లపల్లి, సెప్టెంబర్ 13 (మనం న్యూస్):** మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. ఈ భారీ వర్షానికి వాగులు వంకలు ఉప్పొంగి ప్రవహించాయి. కొన్నిచోట్ల రోడ్లపై వరద నీరు చేరి చెరువులను తలపించేలా దర్శనమిచ్చాయి. భారీ వర్షానికి కిన్నెరసాని వాగు ఉప్పొంగి ప్రవహించడంతో మొట్లగూడెం రాయపాడు గ్రామాల మధ్య ఉన్న లో లెవల్ వంతెన ను వరద నీరు అనుకొని ప్రవహించడంతో ప్రయాణికులు భయాందోళనకు గురి అయ్యారు. మూడు గంటలు ఆగకుండా కురిసిన వర్షంతో మండలంలో రాకపోకలకు అంతరాయం వాటిల్లింది. రాఘవపురం పంచాయతీ సీతానగరం గ్రామంలో ఇంటి పక్కన చెట్లపై చలి పిడుగు పడడంతో ఆ ఇంట్లో ఉన్న గోగేల నాగమణి అనే మహిళ స్పృహ కోల్పోయి పడిపోవడంతో వెంటనే కుటుంబ సభ్యులు స్థానిక ఆర్ఎంపీ వద్ద ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కొరకు ఆళ్లపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించడం జరిగింది.